ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :146 20 సోమవారం, ఏప్రిల్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రధాన చర్చ
- డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్
- గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్న సీఎం
- సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి

(ప్రజా వీక్షణం ప్రతినిధి)

తెలంగాణలో విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని

మిగతా 2 లో




### మహిళలను అడ్డం పెట్టుకుని డీలిమిటేషన్ బిల్లును నెగ్గించుకునేందుకు
## కేంద్రం కుట్ర
### పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

తెలంగాణ ఏప్రిల్ 19 ప్రజా వీక్షణం



ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం దురదృష్టకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. స్త్రీలను అడ్డుపెట్టుకొని నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను



## ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!
### ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే..

- ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రం, వంతెనను కూల్చేస్తామన్న అమెరికా
- సోమవారం ఇస్లామాబాద్‌లో ఇరు దేశాల మధ్య మరో విడత చర్చలు
- హార్మూజ్ జలసంధిలో కాల్పుల విరమణను ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపణ
- విఫలమైన గత చర్చల తర్వాత పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతలు

ప్రజా వీక్షణం ప్రతినిధి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు.


## చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల

- చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో
- ఆరు కీలక రంగాల్లో 20 ప్రధాన ప్రకటనలు
- 1000 కొత్త మినీ బస్సులు, ఏఐ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ
- మౌలిక వసతుల ప్రాజెక్టులకు కచ్చితమైన గడువులు
- రూ.10,000 కోట్లతో గ్లోబల్ సెంటర్, 20,000 ఉద్యోగాల కల్పన
- తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్,

ప్రజా వీక్షణం ప్రతినిధి)



తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను



### హార్మూజ్ ద్వారా ఏ ఒక్క నౌక కూడా
## కదలొద్దు..
### ఐఆర్‌జీసీ వార్నింగ్

ప్రజా వీక్షణం ప్రతినిధి)

ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధాన్ని ఎత్తివేసే వరకు హార్మూజ్‌ను మూసే ఉంచుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్(ఐఆర్‌జీసీ) స్పష్టం చేసింది. యుద్ధ విరమణ షరతులను అమెరికా ఉల్లంఘించింది అని ఐఆర్‌జీసీ ఆరోపించింది. అమెకరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటలనకు ఎలాంటి విశ్వసనీయత లేదని మండిపడింది. అమెరికా చర్యల వల్లే మళ్లీ హార్మూజ్‌ను మూసివేశామని తన చర్యలను సమర్థించుకుంది. ఈ నేపథ్యంలో హార్మూజ్ ద్వారా ఏ నౌక కూడా మా అనుమతి లేకుండా కదలకూడదని పేర్కొంది. ఎవరైనా మా నిబంధనలు ఉల్లంఘిస్తే హార్మూజ్ జలసంధిని సమీపించిన నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఐర్‌జీసీ హెచ్చరించింది.

### బీజేపీ గెలిస్తే మహిళలకు
## మహిళలకు టీఎంసీ వెన్నుపోటు.. మోదీ ఆరోపణ

తెలంగాణ ఏప్రిల్ 19 ప్రజా వీక్షణం




పశ్చిమ బెంగాల్‌లోని మహిళలకు మమతా బెనర్జీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు ప్రధాని మోదీ. కాంగ్రెస్‌తో కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిందని మోదీ అన్నారు.

మిగతా 2 లో

### ఇరాన్ హక్కులను కాలరాయడానికి
## ట్రంప్ ఎవరు

ప్రజా వీక్షణం ప్రతినిధి)


- ట్రంప్ పై ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫైర్
- ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ తీవ్ర ఆగ్రహం
- తమ దేశ హక్కులు లాక్కోవడానికి మీరెవరంటూ సూటి ప్రశ్న
- అమెరికాకు చట్టపరమైన అధికారం లేదని స్పష్టం
- ఇరు దేశాల మధ్య చర్చల్లో ఇంకా తొలగని అంతరాలు



ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ హక్కులను కాలరాయడానికి ట్రంప్ ఎవరు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. "ఇరాన్ తన అణు హక్కులను ఉపయోగించకూడదని ట్రంప్ అంటున్నారు. కానీ ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు. ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు?" అని పెజెష్కియన్ నిలదీశారు. ఈ వ్యాఖ్యలను ఆదివారం ఇరానియన్ స్టూడెంట్ న్యూస్ ఏజెన్సీ ప్రచురించగా, రాయిటర్స్ వార్తా సంస్థ నివేదించింది. ఇరాన్ తన అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా చర్యలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వాదించారు. కాగా, తాత్కాలిక కాల్పుల విరమణ

## రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక

### పరిణామాలు తీవ్రంగా ఉంటాయి'..



తెలంగాణ ఏప్రిల్ 19 ప్రజా వీక్షణం

మిగతా 2 లో

ప్రజావీక్షణం
దినపత్రిక

# టీవీకే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ..

## తమిళ రాజకీయాల్లో ఆసక్తి రేపిన విజయం నిర్ణయం..!

తెలంగాణ ఏప్రిల్ 19 ప్రజా వీక్షణం

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ సేలం జిల్లా లోని ఎడప్పాడి నియోజకవర్గం లో అనూహ్య రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దాంతో ఒక స్వతంత్ర్య అభ్యర్థికి టీవీకే మద్దతు ప్రకటించింది. టీవీకే చీఫ్ విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం ఆ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించింది.ఎడప్పాడి నుంచి టీవీకే తరఫున దాఖలైన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. దాంతో అక్కడి పార్టీ శ్రేణులు నిరాశకు గురయ్యాయి. ఈ తరుణంలో అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇదే నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో ఉన్న ప్రేమ కుమార్‌కు పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ప్రేమకుమార్ తన చిరకాల మిత్రుడని, గతంలో తన అభిమాన సంఘం నిర్వాహకుడిగా పనిచేశాడని, సోదర సమానుడని విజయ్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమకుమార్‌కు అండగా నిలవాలని పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని విజయ్ తెలిపారు. ఎడప్పాడిలోని పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లు ప్రేమ్‌కుమార్‌కు కేటాయించిన 'టెలివిజన్ సెట్' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజయ్ విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లోని గుర్తును, దాని సీరియల్ నెంబర్‌ను గుర్తించి ఓటు వేయాలని కోరారు. టీవీకే అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురైనప్పటికీ.. ప్రేమకుమార్‌ను టీవీకే ప్రతినిధిగానే భావిస్తున్నామని అన్నారు. ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయ్ తన సందేశంలో పేర్కొన్నారు.పార్టీ ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తున్న వారికి ప్రేమకుమార్ గెలుపు ఒక గుణపాఠం అవుతుందని విజయ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఏఐఏడీఎంకే సీనియర్ నేత ఎడప్పాడి కే పళనిస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో టీవీకే మద్దతుతో బరిలో నిలిచిన స్వతంత్ర్య అభ్యర్థి కారణంగా పోటీ మరింత ఆసక్తి రేపుతోంది.




# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ రిసెప్షన్‌కు సీఎం రేవంత్.. నూతన దంపతులకు ఆశీస్సులు

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వివాహ రిసెప్షన్‌కు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- నూతన దంపతులు వెంకట్, ఇందుజలను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి
- ఇటీవల గోవాలో వెంకట్ వివాహం జరిగిన సంగతి తెలిసిందే
- పార్టీ నాయకులు, శ్రేయోభిలాషుల కోసం ఈ విందు ఏర్పాటు

ప్రజా వీక్షణం ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వివాహ రిసెప్షన్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ యువ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గడ్డం ఇందుజ రెడ్డితో ఆయన వివాహం ఏప్రిల్ 11న గోవాలో జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహ వేడుకను నిరాడంబరంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల కోసం తాజాగా వివాహ రిసెప్షన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై, నూతన దంపతులు వెంకట్, ఇందుజలతో కాసేపు ముచ్చటించారు. వారి భవిష్యత్ జీవితం ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు. ఈ విందుకు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు కూడా హాజరై వధూవరులను అభినందించారు.



# 92 మంది భారతీయ యాత్రికులకు వీసా నిరాకరించిన పాకిస్థాన్

- ఖల్సా సజ్నా దివస్ వేడుకల కోసం 92 మంది భారత భక్తులకు పాక్ వీసాలు నిరాకరణ
- వీరిలో సిక్కు గురువులపై విశ్వాసం ఉన్న సెహజ్‌ధారి భక్తులు
- హిందూ, సిక్కులను విడదీసేందుకు పాక్ కుట్ర పన్నిందని విమర్శలు
- ఈ అంశాన్ని పాక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఢిల్లీ సిక్కు గురుద్వారా కమిటీ

పాకిస్థాన్‌లోని పవిత్ర క్షేత్రాలను సందర్శించాలనుకున్న 92 మంది భారతీయులకు అక్కడి ప్రభుత్వం వీసాలు నిరాకరించింది. ఖల్సా సజ్నా దివస్ వేడుకల్లో భాగంగా గురుద్వారా పంజా సాహిబ్‌ను దర్శించుకునేందుకు వీరు సిద్ధమవగా, ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ఖల్సా వాక్స్ న్యూస్ పోర్టల్ ఒక కథనాన్ని ప్రచురించింది.

ప్రజా వీక్షణం ప్రతినిధి)




ఈ 92 మంది భక్తుల పేర్ల చివర "సింగ్" లేదా "కౌర్" లేనప్పటికీ, వీరంతా పది మంది సిక్కు గురువులపై ప్రగాఢ విశ్వాసం ఉన్నవారని ఖల్సా వాక్స్ కథనంలో సుదీప్ సింగ్ పేర్కొన్నారు. మొదట ఏప్రిల్ 10 నుంచి 19 వరకు వీరికి వీసాలు మంజూరు చేసిన పాకిస్థాన్, ఆ తర్వాత వాటిని రద్దు చేయడం భారతీయ కుటుంబాల మత విశ్వాసాలను దెబ్బతీసిందని ఆయన విమర్శించారు.హిందూ సమాజాన్ని గురుద్వారాల నుంచి దూరం చేసేందుకు పాకిస్థాన్ పన్నిన వ్యూహాత్మక చర్యగా ఇది కనిపిస్తోందని సుదీప్ సింగ్ ఆరోపించారు. హిందూ, సిక్కు కుటుంబాల మధ్య బంధాన్ని ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు సిక్కుల పట్ల సానుభూతి నటిస్తూనే, మరోవైపు ఐఎస్ఐ ద్వారా భారత్‌లోకి డ్రగ్స్, ఆయుధాలు పంపిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు.ఈ వీసాల రద్దు అంశాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఢిల్లీ సిక్కు గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీ విదేశీ వ్యవహారాల సలహాదారు పరమ్‌జిత్ సింగ్ చందోక్ తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విధానాల ద్వారా పాకిస్థాన్ ప్రభుత్వం గురుద్వారాలలోకి వీరి ప్రవేశాన్ని కూడా నిరోధించవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయని సుదీప్ సింగ్ అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'.. దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్

- అరెస్టయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు
- 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన 16 ప్రత్యేక బృందాలు
- మ్యూల్ ఖాతాలు తెరవడంలో అధికారుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ
- ఫిబ్రవరిలో జరిగిన ఆపరేషన్ ఆక్టోపస్-1కు ఇది కొనసాగింపు

ప్రజా వీక్షణం ప్రతినిధి)



దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 9 రాష్ట్రాల్లో 32 మంది బ్యాంకు అధికారులతో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.వారం రోజుల పాటు 16 ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అరెస్టయిన వారిలో సైబర్ నేరగాళ్లకు సహకరించిన 32 మంది బ్యాంకు అధికారులు, మోసపూరిత లావాదేవీల కోసం తమ ఖాతాలను వాడటానికి అనుమతించిన 15 మంది మ్యూల్ ఖాతాదారులు, నేరగాళ్లకు ఈ ఖాతాలను అందించే ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు.ఇండస్ఇండ్ బ్యాంకుకు చెందిన ఆరుగురు, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఐదుగురు చొప్పున, ఫెడరల్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన నలుగురు చొప్పున అధికారులతో పాటు మరో ఐదు ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 14 చెక్ బుక్కులు, ఒక ల్యాప్‌టాప్, 21 షెల్ కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.పెట్టుబడుల మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, 'డిజిటల్ అరెస్ట్' వంటి సైబర్ నేరాలు పెరిగిపోవడంతో ఈ ఆపరేషన్ చేపట్టామని సజ్జనార్ తెలిపారు. ఫిబ్రవరి 2026లో 'ఆపరేషన్ ఆక్టోపస్-1' ద్వారా రూ. 150 కోట్ల లావాదేవీలకు సంబంధించిన 117 మందిని అరెస్ట్ చేశామని, దానికి కొనసాగింపుగా బ్యాంకు అధికారులను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ ప్రారంభించామని వివరించారు. సరైన కేవైసీ ధృవీకరణ లేకుండానే మ్యూల్ ఖాతాలు తెరుస్తూ సైబర్ నేరగాళ్లకు ప్రైవేట్ బ్యాంకులు సహకరిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని కమిషనర్ పేర్కొన్నారు.

# ఇరాన్ హక్కులను కాలరాయడానికి ట్రంప్ ఎవరు

మొదటి పేజీ తరువాయి

బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో పెజెష్కియన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తమ అణు హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని ఇరాన్ తేల్చిచెబుతోంది.మరోవైపు, వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య అణు ఒప్పందం సహా పలు అంశాలపై రేపు మరో దఫా చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అయితే ఈ చర్చల వల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా అంతరాలు ఉన్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ శనివారం రాత్రి తెలిపారు.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ..

మొదటి పేజీ తరువాయి

ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది.ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# రెండు ట్యాంకర్ల దాడిపై ఇరాన్‌కు భారత్ హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై దాడి తర్వాత ఇరాన్‌ను భారత్ హెచ్చరించింది. ఇలాంటి సంఘటనల వల్ల పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసింది.శనివారం హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ నౌకాదళం కాల్పులు జరిపిన రెండు భారతీయ ముడి చమురు నౌకల్లో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు ఆదివారం ధృవీకరించారు. అయితే, ఈ కాల్పుల ఘటనలో నౌకల్లోని క్యాబిన్ అద్దాలు పగిలినట్లు తెలిపారు. ఇటువంటి చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని భారత అధికారులు టెహ్రాన్‌కు స్పష్టం చేశారు. భారతీయ నౌకలు, నావికుల భద్రతను నిర్ధారించడానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోందని అధికారులు వెల్లడించారు.కాగా, ఢిల్లీలోని ఇరాన్ రాయబారిని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పిలిపించింది. హోర్ముజ్ జలసంధిలో భారత్‌కు చెందిన రెండు ట్యాంకర్లపై ఇరాన్ దళాలు కాల్పులు జరుపడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌కు వచ్చే నౌకలకు సురక్షిత ప్రయాణాన్ని త్వరగా పునఃప్రారంభించాలని ఇరాన్ రాయబారిని కోరింది. భారత్ ఆందోళనలను తమ దేశానికి తెలియజేస్తానని ఇరాన్ రాయబారి హామీ ఇచ్చినట్లు సమాచారం.మరోవైపు భారత నౌకలపై కాల్పుల సంఘటనను ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహి తేలికగా తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తనకు తెలియవని ఏఎన్ఐకు చెప్పారు. 'ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయి. మీరు ప్రస్తావించిన ఈ సంఘటన గురించి నాకు ఏమీ తెలియదు. అంతా సర్దుకుంటుందని, ఈ సమస్య పరిష్కారమవుతుందని మేం ఆశిస్తున్నాం' అని ఇలాహి అన్నారు.

# చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల

మొదటి పేజీ తరువాయి

ఇందులో పొందుపరిచారు.పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 18 మంది మృతి, ఆరుగురికి గాయాలు

ప్రజా వీక్షణం ప్రతినిధి)

తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# హర్మూజ్ ద్వారా ఏ ఒక్క నౌక కూడా కదలొద్దు..

మొదటి పేజీ తరువాయి

దీనికి నౌకలు, వాటి యజమానులు మా నుంచి వచ్చే సమాచారం ప్రకారం ముందుకెళ్లాలని సూచించింది కాగా, హర్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల రాకపోకలకు తెరిచామంటూ ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో హొర్మూజ్‌ను దాటేందుకు ప్రయత్నిస్తున్న భారత నౌకలపై ఇరాన్ నేవీ కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. దీనికి నిరసనగా భారత్‌లోని ఇరాన్ రాయబారికి కేంద్రం నోటీసులు జారీ చేసింది. హొర్మూజ్ జలసంధిని తెరచినట్టు ప్రకటించిన ఇరాన్ 24 గంటలు కూడా కాకముందే దానిని మూసివేసింది.అదే సమయంలో జలసంధి మీదుగా వెళ్లేందుకు జగ్ అర్నవ్, సాన్మర్ హెరాల్డ్ అనే రెండు భారత్ నౌకలు ప్రయత్నించాయి. వాటిలో జగ్ అర్నవ్‌పై ఇరాన్ నౌకా దళం కాల్పులు జరిపింది. హొర్మూజ్ జలసంధి వద్ద ఒమన్ ఉత్తర దిశలో ఉండగా ఇరాన్ ఈ కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎవరూ గాయపడ లేదు. కాల్పులతో ఈ రెండు నౌకలు తిరిగి వెనక్కి వెళ్లినట్టు తెలుస్తున్నది.

# ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు.గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది.కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# । బీజేపీ గెలిస్తే మహిళలకు రూ.5 లక్షల ఉచిత వైద్యం..

మొదటి పేజీ తరువాయి

బెంగాల్‌లోని బంకురలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. పశ్చిమ బెంగాల్ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు."పశ్చిమ బెంగాల్ మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్లు కావాలని కోరుకుంటున్నారు. 2029 నుంచి ఇది అమలులోకి రావాలని కోరుకున్నారు. నేను కూడా ఇందుకు ప్రయత్నించా. కానీ, టీఎంసీ మాత్రం దీన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో ఏం జరిగిందో అందరూ చూశారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి మహిళలకు టీఎంసీ వెన్నుపోటు పొడిచింది. బెంగాల్ ఆడబిడ్డలు ఎమ్మెల్యేలు, ఎంపీలు కాకూడదని టీఎంసీ కోరుకుంటోంది. వారి మహా జంగిల్ రాజ్యాన్ని అడ్డుకుంటారనే మమతా బెనర్జీ పార్టీ ఇదంతా చేస్తోంది. ప్రజలు జంగిల్ రాజ్యాన్ని ఓడించాలి. గిరిజనుల అభ్యున్నతి కోసం బీజేపీ పని చేస్తోంది. తొలిసారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన పార్టీ బీజేపీ. ఈ రోజు ప్రపంచం అంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గౌరవిస్తోంది. కానీ, రాష్ట్రపతిని టీఎంసీ ప్రభుత్వం అవమానించింది.ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వచ్చినప్పుడు ఎలా అవమానించారో తెలుసు. ఈ చర్య ద్వారా గిరిజన తెగల్ని కూడా ఆ పార్టీ అగౌరవపరిచింది. టీఎంసీ నిత్యం గిరిజనుల్ని అవమానిస్తూనే ఉంది. రాష్ట్రపతిని అవమానించడాన్ని గిరిజనులు ఎప్పటికీ మర్చిపోరు. గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయిస్తాం. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పేద మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తాం. ఉచితంగా డయాలసిస్ నిర్వహిస్తాం" అని మోదీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీల్లో ఎన్నికలు జరగబోతున్న సంగతి తెలిసిందే.

# మహిళలను అడ్డం పెట్టుకుని డీలిమిటేషన్ బిల్లును నెగ్గించుకునేందుకు కేంద్రం కుట్ర

మొదటి పేజీ తరువాయి

ముందుకు తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. అందువల్లే వారి కుతంత్రాలను ప్రతిపక్షాలు కలిసికట్టుగా తిప్పికొట్టాయని అన్నారు.ఈ కుట్ర విఫలం కావడంతో ప్రధాని మోదీ పతనం పార్లమెంట్‌లోనే మొదలయ్యిందని, అది బెంగాల్‌లోనూ కొనసాగుతుందని మమత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టుపెట్టారు. మహిళా రిజర్వేషన్‌ను డీలిమిటేషన్‌తో ముడిపెట్టేందుకు బీజేపీ చేసిన విఫలయత్నం.. కేంద్రం అసలు రూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు.

# చినగురవాయిగూడెంలో నూతన రామ మందిర నిర్మాణానికి శ్రీకారం

## ప్రభుత్వం, టీటీడీ సహకారంతో నిధుల మంజూరుకు కృషి: రవి కొండపల్లి

పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)

టి. నర్సాపురం: మండలంలోని చినగురవాయిగూడెం మాలపల్లిలో ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరిన రామాలయ స్థానంలో నూతన మందిర నిర్మాణానికి ప్రభుత్వం మరియు టీటీడీ సహకారంతో అన్ని చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి కొండపల్లి హామీ ఇచ్చారు.ఆదివారం గ్రామంలోని పెద్దలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 2024 ఎన్నికల ప్రచార సమయంలో గ్రామస్తులు ఈ శిథిలమైన ఆలయ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఈ ప్రాంతంలో త్వరలోనే భవ్యమైన రామ మందిర నిర్మాణాన్ని చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను అటు ప్రభుత్వం నుండి, ఇటు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి మంజూరు చేయించేలా ప్రత్యేక కృషి చేస్తానని రవి కొండపల్లి తెలిపారు. దళిత వాడల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాల నిర్మాణం వల్ల యువతలో భక్తిభావం పెరుగుతుందని, తద్వారా వారు చెడు వ్యసనాలకు దూరమై సన్మార్గంలో నడుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీరాముని ఆశీస్సులతో అన్ని అనుమతులు సాధించి, అతి త్వరలోనే ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుడతామని గ్రామస్తులకు మరియు పెద్దలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రముఖులు, పెద్దలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఆలయ పునర్నిర్మాణానికి చొరవ చూపుతున్న రవి కొండపల్లికి ధన్యవాదాలు తెలిపారు.





# గన్నవరం విమానాశ్రయంలో ఎంపీ పుట్టా మహేష్‌కు 'బ్రహ్మరథం'!

## టీ. నర్సాపురం నుండి శీలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 60 కార్ల భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లిన శ్రేణులు





పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు గన్నవరం విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం లభించింది. ఆదివారం టీ. నర్సాపురం మండల నాయకులు, కార్యకర్తలు కనీవినీ ఎరుగని రీతిలో భారీ జనసందోహంతో తరలివెళ్లి తమ నాయకుడికి నీరాజనాలు పలికారు.తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శీలం వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సుమారు 60 కార్ల భారీ కాన్వాయ్‌తో టీ. నర్సాపురం నుండి గన్నవరం విమానాశ్రయానికి భారీ ర్యాలీగా బయలుదేరారు. జై పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో దారిపొడవునా మార్మోగింది. విమానాశ్రయం చేరుకున్న అనంతరం ఎంపీ మహేష్ యాదవ్‌కు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. "ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మేమంతా సైనికుల్లా పనిచేస్తాం. నేడు తరలివచ్చిన కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే పార్టీపై, నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకం ఏపాటిదో స్పష్టమవుతోంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో పాటు: సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ అలాగే ఆచంట సూర్యనారాయణ, జోలుబోయిన సోంబాబు, కాల్నిడి వెంకటరత్నం, కాల్నిడీ రాంబాబు, మండల తెలుగుయువత అధ్యక్షులు కాల్నిడి వాసు, వెలిది నాగబాబు,వాసిరెడ్డి మోహన్ రావు, కలిశెట్టి పార్ధ సారధి, మెతుకుమెల్లి గోపాలరావు,మండల క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు చవల అప్పలరాజు, గండబోయిన శ్రీను, వెంకట్రావు, సాధనాల భూసిబాబు,ఎల్లపు సురేష్,దవులూరి సూర్యనారాయణ, రమేష్ వర్మ, సంక్రాతి సతీష్, పర్స నాగ శ్రీను మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 'అవమాన' హాజరు

# ఫేస్ స్కాన్ కోసం నేలపై పడుకోవాల్సిందే!



వేలేరుపాడు ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)

సాంకేతికత పేదల కష్టాలను తీర్చాల్సింది పోయి, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన 'ఫేస్ స్కాన్' విధానం కూలీలకు చుక్కలు చూపుతోంది. ముఖం రికగ్నైజ్ కావడం లేదనే నెపంతో కూలీలను నేలపై పడుకోబెట్టి ఫొటోలు తీస్తున్న వైనం వేలేరుపాడు మండలంలో కలకలం రేపుతోంది.భూదేవిపేట గ్రామంలో ఆదివారం ఉపాధి హామీ పనుల వద్ద ఒక విచిత్రమైన, బాధాకరమైన సంఘటన చోటుచేసుకుంది. చలకోటి సత్యనారాయణ అనే కూలీ పనికి హాజరుకాగా, నిలబడి ఫొటో తీస్తే యాప్ స్కాన్ చేయలేదు. దీంతో సిబ్బంది ఆయన ముఖానికి పౌడర్ రాసి, నేలపై పడుకోబెట్టి, వివిధ కోణాల్లో ఫొటో తీస్తే కానీ హాజరు నమోదు కాలేదు. మరికొందరు కూలీలను కింద కూర్చోబెట్టి ఫొటోలు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది."కేవలం హాజరు కోసం మమ్మల్ని ఇలా నేలపై పడుకోబెట్టడం మా గౌరవాన్ని దెబ్బతీయడమే. ఎండలో పనిచేయడమే కష్టమంటే, ఈ టెక్నికల్ వేధింపులు మరీ ఎక్కువగా ఉన్నాయి." అని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు హాజరు తిప్పలు ఇలా ఉంటే, మరోవైపు కూలి డబ్బులు రాక కూలీల కడుపు మాడుతోంది. గత 12 వారాలుగా పనిచేస్తున్నా ఒక్క రూపాయి కూడా ఖాతాల్లో జమ కాలేదని వారు వాపోతున్నారు. వేరే పనులకు వెళ్దామంటే "పనికి రాకపోతే పేర్లు తొలగిస్తాం" అని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు బెదిరిస్తున్నారని కూలీలు ఆరోపిస్తున్నారు.ఈ ఉదంతంపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి బాడిశ రాము తీవ్రంగా స్పందించారు.వెంటనే 12 వారాల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి. ఫేస్ స్కాన్ సమస్యలున్న చోట పాత పద్ధతిలో లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో హాజరు తీసుకోవాలి.పేర్లు తొలగిస్తామంటూ కూలీలను భయపెట్టే ధోరణిని అధికారులు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. టెక్నాలజీ పేరుతో పేదలను కించపరిచే విధానాలకు స్వస్తి పలకకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కూలీలు హెచ్చరిస్తున్నారు.

# ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు ఘనస్వాగతం

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ

పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)

గన్నవరం: ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కి గన్నవరం విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మరియు పోలవరం మండల తెలుగు యువత అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ చూపి, శ్రేణులను సమన్వయం చేస్తూ ఎంపీకి ఘనస్వాగతం పలికారు.పోలవరం నియోజకవర్గ నాయకులతో కలిసి తోట లక్ష్మీనారాయణ అలాగే పోలవరం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు మరియు కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారెపల్లి రామారావుతో కలిసి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎంపీ మహేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తోట లక్ష్మీనారాయణ ఎంపీకీ ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తోట లక్ష్మీనారాయణ (రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి) అలాగే బోరగం శ్రీనివాసులు (పోలవరం ఇంచార్జ్) మరియు పారెపల్లి రామారావు (కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు) అంతేకాకుండా పారెపల్లి నరేష్ (ముఖ్య నాయకులు) వీరితోపాటు పోలవరం నియోజకవర్గ తెలుగు యువత ప్రతినిధులు మరియు ఇతర నాయకులు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువత చూపుతున్న ఈ ఉత్సాహాన్ని చూసి అభినందనలు తెలియజేశారు. తోట లక్ష్మీనారాయణ మరియు పారెపల్లి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వాగత కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.



# జనాభా గణన పేరుతో సైబర్ మోసాలు: అప్రమత్తంగా ఉండాలి - టీ. నర్సాపురం సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు హెచ్చరిక

టీ. నర్సాపురం ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)

ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో ప్రజలను నిలువునా ముంచుతున్నారని, జనాభా గణన పేరుతో వచ్చే నకిలీ లింకుల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ జయబాబు సూచించారు.

**లింకులు క్లిక్ చేస్తే ప్రమాదమే!**

ఇటీవల సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ ప్రతినిధులమని నమ్మిస్తూ, 'డిజిటల్ జనాభా గణన' లేదా 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వీయ గణన) పేరుతో మొబైల్ ఫోన్లకు నకిలీ లింకులను పంపుతున్నారని ఎస్సై తెలిపారు.

**నకిలీ లింకులు:**

గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఎటువంటి లింకులను క్లిక్ చేయవద్దు.

**యాప్‌ల ఇన్‌స్టాలేషన్**

: జనాభా గణన పేరుతో వచ్చే అనుమానాస్పద మొబైల్ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవద్దని ఆయన హెచ్చరించారు.

**సమాచారం చోరీ**

: ఇటువంటి లింకులు క్లిక్ చేయడం ద్వారా మీ వ్యక్తిగత సమాచారం మరియు బ్యాంకు ఖాతా వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.

**బాధితులు వెంటనే 1930కు కాల్ చేయాలి**

ఒకవేళ ఎవరైనా దురదృష్టవశాత్తు సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని జయబాబు తెలిపారు. బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేయడం వల్ల పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.
"సైబర్ నేరాల పట్ల అవగాహనే మనకు రక్షణ. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించకుండా సురక్షితంగా ఉండండి." అంటూ
– జయబాబు, సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.



# మృత్యుర్యాలు కుటుంబానికి ఆర్థిక సాయం..

దేవరకద్ర ఏప్రిల్ 19, (ప్రజా విక్షణం)

దేవరకద్ర మండల పరిధిలోని నార్లోనికుంట గ్రామానికి చెందిన వడ్డే ఎల్లమ్మ అనారోగ్యం బారిన పడి శనివారం రాత్రి చనిపోయిన విషయం తెలుసుకొని ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూనేటి అంజిల్ రెడ్డి, ఆధ్వర్యంలో 10.000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రామాంజి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రుద్రంకోట - కూనవరం ఫెర్రీ వద్ద దోపిడీ

– గిరిజనుల నడ్డి విరుస్తున్న అధిక చార్జీలు! -నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు।
-ప్రభుత్వానికి రూ. 26 లక్షల బకాయి। నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు





**కూనవరం ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

ఏజెన్సీ ప్రాంతంలోని రుద్రంకోట – కూనవరం ఫెర్రీ పాయింట్ వద్ద నిబంధనలు గాలికి ఎగిరిపోతున్నాయి. అమాయక గిరిజనుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఫెర్రీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా చార్జీలు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. మరోవైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన లక్షలాది రూపాయల వేలం పాట బకాయిలను ఎగవేస్తూ అధికారులు తమకేమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**నిబంధనలు గాలికి.. వసూళ్లు జేబులకి!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ ఫెర్రీ మార్గంలో ప్రయాణించే మనిషికి రూ. 50, ద్విచక్ర వాహనానికి రూ. 100 చొప్పున వసూలు చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుత నిర్వాహకులు నిస్సిగ్గుగా మనిషికి రూ. 100, వాహనానికి రూ. 150 చొప్పున వసూలు చేస్తున్నారు. రోజువారీ పనుల నిమిత్తం సుమారు 2000 మంది గిరిజనులు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటారు. ఈ లెక్కన ప్రతిరోజూ వేల రూపాయలను అక్రమంగా గిరిజనుల నుంచి గుంజుతున్నారు.

**వేలం బకాయిల మాయాజాలం**

గత ఏడాది జరిగిన వేలంలో వీరబోయిన కోటేష్ అనే వ్యక్తి రూ. 78,60,000కు ఈ ఫెర్రీని దక్కించుకున్నారు. అయితే ఇప్పటివరకు కేవలం రూ. 52,00,000 మాత్రమే చెల్లించి, మిగిలిన రూ. 26,60,000 బకాయిని పెండింగ్‌లో పెట్టారు. తమకు నష్టం వచ్చిందని సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నప్పటికీ, అధికారులు మాత్రం వారిపై ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**తెరవెనుక 'బినామీ'ల దందా**

నిబంధనల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని ఫెర్రీలను గిరిజనులే నిర్వహించాలి. కానీ ఇక్కడ గిరిజనేతరులు తెరవెనుక ఉండి, స్థానిక గిరిజనులను బినామీలుగా పెట్టి భారీ ధరకు పాట పాడుతున్నారు. ఆ తర్వాత ఆ పెట్టుబడిని రాబట్టుకోవడానికి నిబంధనలకు విరుద్ధంగా చార్జీలను పెంచుతున్నారు. "డబ్బులు కట్టలేకపోతే నా ఇల్లు జప్తు చేసుకోండి" అంటూ ఓ బినామీ నిర్వాహకుడు బాధ్యతారాహిత్యంగా సమాధానమివ్వడం చూస్తుంటే, చట్టం పట్ల వారికి ఉన్న చులకన భావం అర్థమవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పాత్రపై అనుమానాలు**

ప్రభుత్వానికి భారీగా గండి కొడుతున్నా, నిరుపేద గిరిజనులను దోచుకుంటున్నా అధికారులు మౌనంగా ఉండటం వెనుక భారీ హస్తం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏటా ఇదే తంతు కొనసాగుతోందని, అధికారులు నిర్వాహకులతో కుమ్మక్కై మామూళ్లు తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**స్థానికుల డిమాండ్:**

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రుద్రంకోట – కూనవరం ఫెర్రీ వద్ద అక్రమ వసూళ్లను అరికట్టాలని, ప్రభుత్వ బకాయిలను తక్షణమే వసూలు చేయాలని, అలాగే బినామీ వ్యవస్థను రద్దు చేసి నిజమైన గిరిజన లబ్ధిదారులకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పోలవరం నియోజకవర్గ బి.ఎల్.ఏ-2ల నియామకం పూర్తి: చిటికిన రమేష్

**పోలవరం:ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 284 పోలింగ్ బూత్‌లకు బూత్ స్థాయి ఏజెంట్-2 ల నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు నియోజకవర్గ బి.ఎల్.ఏ-1 చిటికిన రమేష్ వెల్లడించారు. ఈ నెలలో ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ ఓటర్ల సమగ్ర సర్వే కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కేంద్రమైన ఏలూరులోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మీప్రసన్న చేతుల మీదుగా చిటికిన రమేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సర్వే నిర్వహణపై పలు కీలక సూచనలు చేసింది.ఓటర్ల జాబితా సవరణ మరియు సమగ్ర సర్వే అత్యంత పారదర్శకంగా జరగాలని, దీనికోసం బిజెపి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని రమేష్ కోరారు. త్వరలోనే నియోజకవర్గంలోని ఏడు మండలాల కన్వీనర్లకు, బి.ఎల్.ఏ-2లకు అధికారికంగా నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు."నియోజకవర్గ వ్యాప్తంగా బి.ఎల్.ఏ-2ల ఏర్పాటులో సహకరించిన ఏడు మండలాల పార్టీ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు, నియోజకవర్గ కన్వీనర్ కొండపాటి రామకృష్ణకు మరియు ఇన్చార్జి నివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు."తెలిపారు





## ముఖ్యమంత్రి చంద్రబాబుకు శీలం వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు

సోమవారం చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో భాగం కావాలని పిలుపు.

**వీరభద్రవరం ఏప్రిల్ 20 (ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సోమవారం జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు శీలం వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**అపర చాణిక్యుడి నాయకత్వం రాష్టానికి అవసరం**

శీలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ఒక "అపర చాణక్యుడు" అని కొనియాడారు. అంతేకాకుండా "చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు. ఐటీ రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతి రంగంలోనూ ఆయన వేసిన ముద్ర చెరగనిది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ఆయన అనుభవం ఎంతో కీలకం," అని వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.అంతేకాకుండా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని, ఆయన సారథ్యంలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానానికి చేరుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడు చంద్రబాబు అని, ఆయన జన్మదినం కార్యకర్తలందరికీ ఒక ఉత్సాహాన్నిచ్చే పండుగ అని అన్నారు.

**అభివృద్ధి బాటలో అడుగులు**



రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడుకి తోడుగా, టి. నర్సాపురం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులన్నీ కట్టుబడి పని చేస్తాయని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

## బాధిత విద్యార్థిని పరామర్శించి ధైర్యం నింపిన డైనమిక్ లీడర్ 'టి.ఆర్'

లింగపాలెం: ప్రజాసేవే పరమావధిగా దూసుకుపోతున్న తాతిన రాధాకృష్ణ

**లింగంపాలెం ఏప్రిల్19 (ప్రజా వీక్షణం)**

ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నైజం, ఆపదలో ఉన్న వారికి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చే గుణం కలిగిన ఏలూరు జిల్లా లింగపాలెం మండల డైనమిక్ లీడర్, అందరూ ముద్దుగా పిలుచుకునే టి.ఆర్ (తాతిన రాధాకృష్ణ) మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. లింగపాలెం గ్రామానికి చెందిన ప్రముఖులు గన్నిన సత్యనారాయణ మనవడు గారపాటి రోహిత్ పవన్ సాయి, ప్రస్తుతం మద్రాసులో బీటెక్ చదువుతున్నాడు. అయితే, ఇటీవల మద్రాసులో జరిగిన ఒక బైక్ ప్రమాదంలో రోహిత్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం లింగపాలెంలోని తన తాతగారి నివాసంలో మంచంపై ఉండి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తాతిన రాధాకృష్ణ, వెంటనే వారి ఇంటికి వెళ్లి రోహిత్‌ను పరామర్శించారు.అలాగే రోహిత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటావని ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటానని ఆ కుటుంబాన్ని ఓదార్చారు.ఎమ్మెల్యేకి ఆత్మీయుడుపార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, కార్యకర్తలను కలుపుకుంటూ వెళ్తున్న రాధాకృష్ణ స్థానిక ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి అత్యంత ఇష్టమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. పార్టీలకు అతీతంగా అందరితో ఆప్యాయంగా మాట్లాడటం ఆయన ప్రత్యేకత. "శత్రువుకైనా కష్టం వస్తే ముందుండి నిలబడటం, అవసరమైన సాయం అందించడం తాతిన రాధాకృష్ణ నైజం. అందుకే ఆయన అందరి మెచ్చిన నాయకుడిగా ఎదిగారు.". అంతేకాకుండా నిరంతరం ప్రజల చెంతకు చేరుతూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న 'టి.ఆర్' ని ఈ సందర్భంగా గ్రామస్థులు అభినందించారు.



## నూతన విజన్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి అనిత - శ్రీనివాస్.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 19(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ప్రజలకు శుభవార్త! ప్రియమైన కాగజ్ నగర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలారా,మీకు మెరుగైన కంటి చూపును అందించాలనే మా ఆశయాన్ని నెరవేర్చడానికి, మేము సిర్పూర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ అత్యాధునిక కంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నాము.మీ లయన్ రెడ్డి శ్రీనివాస్‌నూతన విజన్ సెంటర్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి అనిత – కొత్తపల్లి శ్రీనివాస్ ప్రారంభోత్సవం చేశారు.మేము శ్రీ శ్రీ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు బెల్లంపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ సహకారంతో, కాగజ్ నగర్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సరికొత్త ఐ కేర్ విజన్ సెంటర్ ను ప్రారంభించారు.కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ మా కేంద్రంలో నాణ్యమైన సేవలు మరియు అవసరమైన సలహాలు అందించడం మా లక్ష్యం. మా కేంద్రంలో ఆప్టికల్ (కళ్లద్దాలు) సేవలు కూడా అందుబాటులో ఉంటాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులందరినీ ఈ సామాజిక సేవా కార్యక్రమ ప్రారంభోత్సవానికి విచ్చేశారు.



## బాపిరాజుకు వెల్లివెత్తిన అభినందనలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజుని నల్లజర్లలోని వారి నివాసంలో తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం, శాలువాతో బాపిరాజుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా వలవల బాబ్జి మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్ గా బాపిరాజు విశేష సేవలు అందించారని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని, అందుకు నిదర్శనం బాపిరాజుకు దక్కిన పదవేనని కొనియాడారు. భవిష్యత్తులో బాపిరాజు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, శనగన శ్రీనివాస్ గౌడ్, సబ్బినీసు కృష్ణమోహన్, సూర్పని వెంకట్రావు, షేక్ బాజి, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, ముప్పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మే 11 నుండి రైతు సంఘం జాతీయ మహాసభలు: రాష్ట్ర కార్యదర్శి ఎస్కే గౌస్

**కుక్కునూరు, ఏప్రిల్ 19: (ప్రజా వీక్షణం)**

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేసేందుకు మే నెలలో ఇల్లెందు వేదికగా జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్కే గౌస్ ప్రకటించారు. శనివారం ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం లచ్చపేట గ్రామంలో రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్కే గౌస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో మే 11వ తేదీన వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మే 12, 13 తేదీల్లో జరిగే మహాసభలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం, కర్ణాటక, బెంగాల్, ఢిల్లీ, జార్ఖండ్, ఒరిస్సా సహా మొత్తం 16 రాష్ట్రాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు హాజరవుతారని వివరించారు.ఈ మహాసభల్లో దేశంలోని ప్రధాన సమస్యలపై మేధావులు, నాయకులు చర్చిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా: మద్దతు ధర కోసం చట్టబద్ధమైన గ్యారంటీ.అలాగే విత్తనాలు, ఎరువులు మరియు ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ. మరియు కేంద్రం తీసుకొచ్చిన 2025 విద్యుత్ సవరణ చట్టం, నూతన వ్యవసాయ మార్కెట్ చట్టాలపై పోరాటం. అంతేకాకుండా అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల రైతులకు కలిగే నష్టాలపై చర్చ. ఈ బహిరంగ సభను, జాతీయ మహాసభలను రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడ్డాల ముత్యాలరావు, జిల్లా, డివిజన్ నాయకులు కంగాల కల్లయ్య, పెంకె వీరబాబు, మచ్చ ప్రశాంతు, ఆసి లక్ష్మయ్య, మడివి ఆదయ్య, మడకం జోగయ్య, ఉపేందర్, నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# చీరాలలో చలివేంద్రం ప్రారంభం

**బాపట్ల : ఏప్రిల్ 19 ( ప్రజా వీక్షణం ) :**

బాపట్ల జిల్లా చీరాల రైల్వే స్టేషన్ పక్కన కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం చీరాల తహసీల్దార్ గోపికృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ గోపికృష్ణ మాట్లాడుతూ.....వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దాతలు జన సంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ప్రజలు, ప్రయాణికులు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఆకురాతి వెంకట అశ్విని,సభ్యులు ప్రదీప్,ఇతర వాలంటీర్లు పాల్గొన్నారు.







# నేడు ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

**దేవరకద్ర ఏప్రిల్ 19( ప్రజా విక్షణం)**

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారము ధ్యానం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:00 గంటలకు దేవరకద్ర మండలం గూర కొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు.ఉదయం 9:45 గంటలకు దేవరకద్ర మండలం నాగారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:30 గంటలకు దేవరకద్ర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో వరి మరియు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటలకు దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమాలలో రైతులు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ ఛైర్మెన్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ , మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.



# “ఆరోగ్యంతో పాటు అనుబంధాలు ముఖ్యం”

## “ప్లాస్టిక్ నిషేధిద్దాం -- పర్యావరణాన్ని పరి రక్షిద్దాం”- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద






**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19**

**(ప్రజా వీక్షణం న్యూస్)**

వరంగల్ నగరంలోని ఓ సిటీ కాలనీలో నిర్వహించిన “క్లీన్ అండ్ గ్రీన్” కార్యక్రమం ఏడవ విడతలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని కాలనీ వాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల చరణ ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత, వైద్య ఆరోగ్యం, అరైవ్ అలైవ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ప్రజా పాలన కార్యక్రమాలలో స్వచ్ఛత, పరిసరాల శుభ్రత ముఖ్య భాగమని తెలిపారు.

ఓ సిటీ కాలనీలో ఏడు విడతలుగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నిర్మూలన, పచ్చదనం పై అవగాహన కార్యక్రమాల ను ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని కోరారు.అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పిల్లలను పాఠశాలకు పంపేటప్పుడు బస్సు డ్రైవర్ల లైసెన్స్, వారి ప్రవర్తన వంటి అంశాలను తల్లిదండ్రులు పరిశీలించాలని అన్నారు. బాలికల వివాహ వయస్సు, ఆరోగ్య పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, టెర్రస్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా పచ్చదనం, ప్లాస్టిక్ నిర్మూలనపై ఓ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి, కాలనీ వాసులకు బట్ట సంచులను పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఏడు విడతలుగా సుమారు 1500 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను కాలనీలో సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేసినట్లు తెలిపారు.

ఓ సిటీ ని ఆదర్శ, ఆరోగ్య వంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జోగు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి బోబ్బల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బజ్జురి వేణు గోపాల్, ఉద్యానవన శాఖ అధికారి లక్ష్మారెడ్డి, డిపిఆర్ ఓ ప్రేమలత, శానిటరీ ఇన్స్పెక్టర్ భూమయ్య, మున్సిపల్ సిబ్బంది, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి కుక్కునూరు పోలీసుల పిలుపు






**కుక్కునూరు, ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, సమాజంలో జరుగుతున్న నేరాలు, చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి అన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ శ్రీ ఎం. వేంకటేశ్వర రావు సూచనలతో, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం కుక్కునూరులోని ఎస్టీ హాస్టల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

**నేరాల పట్ల అప్రమత్తత అవసరం**

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలలపై జరుగుతున్న లైంగిక నేరాలు, బాల్య వివాహాల నిరోధానికి ఉన్న పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**సాంకేతికతతో రక్షణ**

ఆపద సమయంలో రక్షణ కోసం పోలీస్ శాఖ రూపొందించిన ‘శక్తి యాప్’ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేని వారు 112 నెంబర్‌కు డయల్ చేస్తే నిమిషాల వ్యవధిలోనే పోలీస్ సహాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలు ఎవరికీ షేర్ చేయకూడదని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు.

**దురలవాట్లకు దూరంగా ఉండాలి**

యువత దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి లక్ష్యం వైపు సాగాలని హితవు పలికారు. రహదారి నిబంధనలు పాటిస్తూ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు మార్గమని తెలిపారు.

“పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల చెంతనే ఉంటుంది. ఏ సమస్య వచ్చినా విద్యార్థులు నిర్భయంగా మమ్మల్ని సంప్రదించవచ్చు.”

– ఎస్ఐ రాజా రెడ్డి, కుక్కునూరు పోలీస్ స్టేషన్ అలాగే ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలు, గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి, చేతి పంపులను మరియు సోలార్ లైట్లను ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం న్యూస్)**


కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్ మండలాలలో ఫారెస్ట్ శాఖ వారి సౌజన్యంతో పలు అభివృద్ధి పనులను డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తో కలిసి ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. పెంచికల్పేట్ రేంజ్ పరిధిలోని అగరగూడ మరియు గుండెపల్లి గ్రామాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేసి, గుండెపల్లి గ్రామంలో సోలార్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం జరిగింది.అనంతరం బెజ్జూర్ రేంజ్ లోని ఇందిర్గాం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్లు, ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలు వివిధ గ్రామాల ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో భీమన్న గుడి వద్ద చేతి పంపును ప్రారంభించి ఎలక్ట్రికల్ ఇండక్షన్ పొయ్యిలు పంపిణీ చేయడం జరిగింది.అలాగే సిర్పూర్ రేంజ్ పరిధిలోని హుడ్కిలి గ్రామంలో చేతిపంపును ప్రారంభించి ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పునరుద్ధరించిన సిర్పూర్ రేంజ్ ఆఫీసును ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల చొరవతో మారుమూల ప్రాంతాల్లో చేతిపంపులు మరియు సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అలాగే మహిళలకు గ్యాస్ సిలిండర్లు మరియు ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేయడంతో వారికి అండగా నిలిచిన అటవీ అధికారులకు అభినందనలు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ మరియు అటవీ సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఎఫ్డీఓ అప్పయ్య, ఎఫ్ఆర్ఓలు అనిల్ కుమార్, శ్రావణ్, ముసవీర్, ప్రవీణ్ కుమార్, డీఆర్ఓ శశిధర్ బాబు, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఫారెస్ట్ సిబ్బంది, సర్పంచ్లు అల్లూరి రాజేశ్వరి రాజు, కోండ్ర సులోచన,పొట్టే ఉమ మహేష్, బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్, వడ్డేపల్లి లావణ్య శ్రీనివాస్, డోంగ్రి సంతోష్, రామ్టెంకి శవంత బాయి, ఉప సర్పంచ్లు కుడ్మెత తిరుపతి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేరూరు స్ఫూర్తి...రాష్ట్రానికి మార్గదర్శి...

-75 ఏళ్ల ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి సందేశం-గ్రామానికి మినీ స్టేడియం హామీ..

-పాఠశాల అభివృద్ధిలో భాగంగా ఇంటర్ అప్‌గ్రేడ్‌కు మాట..






**దేవరకద్ర, ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

ఏడు దశాబ్దాల విద్యా వైభవాన్ని సాక్షిగా చేసుకుని పేరూరు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు ఆదివారం ఉత్సాహభరితంగా జరిగాయి.ఈ వేడుకతో గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగి పోయింది. వేలాదిమంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై కలిసిన ఈ అరుదైన సందర్భం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు ఉదయం 6 గంటలకు ప్రభాతబేరీతో నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులతో పాటు గ్రామమంతా తిరిగారు.అంతరం పాఠశాల చేరుకొని 9:30 గంటలకు పాఠశాల ఆవరణలో వరుస లైన్ లో నిలబడి వందేమాతరం,జనగణమన, జయ జయహే తెలంగాణ గీతాలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నాడు చదువు నేర్పిన గురువులకు రెడ్ కార్పెట్ పరిచి పూర్ణకుంభంతో,పూలు వెదజల్లుతూ కోలాటాలతో సంపురంగా ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకకు గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,గ్రామ సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ...75 ఏళ్ల క్రితమే విద్య అవసరాన్ని గ్రహించి పాఠశాల స్థాపించిన నేత కీర్తిశేషులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కేకే రెడ్డికి దూరదృష్టి లేకపోయి ఉంటే ఈరోజు పేరూరు ఇంత ముందుండేది కాదని ,గ్రామ అభివృద్ధి చరిత్రను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ మంత్రి మాట్లాడారు.నాడు రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కరెంట్ రాకముందు...రోడ్లు లేకముందు... ఆసుపత్రులు లేకముందే ఈ ఊరు విద్య కోసం పోరాడింది. అదే ఈరోజు పేరూరుని ప్రత్యేకంగా నిలబెట్టింది అని వ్యాఖ్యానించారు.ఆ దిశగా కృషి చేసిన కేకే రెడ్డి సేవలను గుర్తుచేస్తూ సభలో చప్పట్లు కొట్టించారు.అంతేకాక అదే కుటుంబం నుంచి నేడు సర్పంచ్ గా శృతి అరవింద్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నికపై మంత్రి ప్రత్యేకంగా స్పందించారు.ఈరోజుల్లో రాజకీయాలు విభేదాలకు వేదిక అవుతున్నా... ఇంత పెద్ద గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవడం చిన్న విషయం కాదు... ఇది పేరూరు సంస్కృతి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు.ఇక అభివృద్ధి హామీలను మంత్రి స్పష్టంగా ప్రకటించారు.స్థానిక





ఎమ్మెల్యే జిఎంఆర్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి కోరిక మేరకు ఈ వేదిక మీదే చెబుతున్నా... పేరూరుకు మినీ స్టేడియం ఖాయం. యువతకు క్రీడా వసతులు కల్పిస్తాం.ఈ పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం నా బాధ్యత అని ధీమాగా చెప్పారు.అంతేకాక మంత్రి భావోద్వేగంతో ఇంత పెద్ద కార్యక్రమానికి ఈరోజు నేను రాకపోయి ఉంటే... నా జీవితంలో ఒక గొప్ప క్షణాన్ని మిస్ అయ్యేవాడిని. పేరూరు చూపించిన ఈ ఐక్యత, ఈ విద్యాస్ఫూర్తి... రాష్ట్రానికి ఆదర్శం అని చెప్పారు.అనంతరం ఈప్రాంత అభివృద్ధిలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాత్రను కొనియాడుతూ... ఎవరు ఏది అడిగితే వారి కోసం కాదు... అడగకపోయినా అభివృద్ధి కోసం కష్టపడే నాయకుడు జిఎంఆర్ అని ప్రశంసించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రస్తావిస్తూ విద్య, సంక్షేమం, అభివృద్ధి,మూడు రంగాల్లో తెలంగాణను ముందంజలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం దూసుకెళ్తోంది అని పేర్కొన్నారు. టీచర్లకు పెద్దఎత్తున బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థలో మార్పు తీసు కొచ్చామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన బియ్యం, మెరుగైన వసతులు అందించడం ప్రభుత్వం కట్టుబాటని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులకు, గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యే పేరూరి బలం...

**డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్**

పేరూరు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల 75 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...1950లోనే విద్య ప్రాధాన్యతను గుర్తించి పాఠశాల స్థాపించిన గ్రామ పెద్దలు, ముఖ్యంగా కే.కే రెడ్డి సేవలు చిరస్మరణీయం అన్నారు.పాఠశాలలో మ్యాథమెటిక్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అలాగే మినీ స్టేడియం కోసం మంత్రి వాకిటి శ్రీహరిని కోరగా, మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు 60 సైకిళ్లను పంపిణీ చేశారు.రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ టి జి సి పి ఆర్ సి చైర్‌పర్సన్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేరూరు పాఠశాలకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశానని, నేడు 75 వసంతాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ప్రాణన రోజుల్లో శతజయంతి ఉత్సవాలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ తప్పుడు ప్రచారం

మహిళల హక్కులను కూడా రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్న బీజేపీ:డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..


**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 19(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న తప్పుడు, దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీని "మహిళా వ్యతిరేక పార్టీ"గా ముద్ర వేయడానికి బీజేపీ కావాలనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగంగానే ఈ అసత్య ప్రచారం సాగుతోందని ఆరోపించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అయినప్పటికీ, మహిళా రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) మరియు పార్లమెంట్, శాసనసభ స్థానాల పెంపుతో ముడిపెట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని విమర్శించారు.ప్రస్తుతం ఉన్న స్థానాల ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందని తెలిపారు. డెలిమిటేషన్ పేరుతో చిన్న రాష్ట్రాల హక్కులను దెబ్బతీసేలా, దేశ సమాఖ్య స్వరూపాన్ని బలహీనపరిచేలా బీజేపీ కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు.మహిళా రిజర్వేషన్ వంటి కీలక అంశాన్ని కూడా కేవలం రాజకీయ లాభాల కోసం వాడుకుంటూ, దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయడానికి బీజేపీ తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని సుగుణక్క తీవ్రంగా ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళా సాధికారత, లింగ సమానత్వం, మరియు ప్రజాస్వామ్య అత్యున్నత సంస్థల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంలో నిబద్ధతతో నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ద్వారకా తిరుమల ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి: గడ్డమడుగు రవికుమార్

**జీలుగుమిల్లి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**



ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ అభివృద్ధికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఆలయ కమిటీ మెంబర్, జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్టానికి దక్కిన గుర్తింపు జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించినందుకు గాను అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గతంలో జెడ్పిటిసిగా పనిచేసిన అనుభవంతో పాటు, పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాను రెపరెపలాడించడంలో తన వంతు పాత్ర పోషించానని గుర్తు చేశారు. కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పనిచేశానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు:

పవన్ కళ్యాణ్ (ఉప ముఖ్యమంత్రి) అలాగే నాదెండ్ల మనోహర్ (ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి) మరియు కందుల దుర్గేష్ (పర్యాటక శాఖ మంత్రి) అలాగే చిర్రి బాలరాజు (పోలవరం ఎమ్మెల్యే), మద్దిపాటి వెంకట్ రాజు (గోపాలపురం ఎమ్మెల్యే),కోటికలపూడి చినబాబు(ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన అధ్యక్షులు) మరియు కరాటం రాంబాబు, కరాటం సాయి వంటి ముఖ్య నేతలకు, తనకు అండగా నిలిచిన జనసైనికులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు."రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ తరపున ఏ పదవి ఇచ్చినా దానికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాను. ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తుల సౌకర్యార్థం ట్రస్ట్ బోర్డులో చురుకైన పాత్ర పోషిస్తాను." అంటూ

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి: కొవ్వాసు జగదీశ్వరి

నేడు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ.. సేవా కార్యక్రమాలకు శ్రీకారం

**పోలవరం, ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు వచ్చి పాల్గొనాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు.ఆదివారం పోలవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సోమవారం రోజున ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా సమాజానికి మేలు చేసేలా పలు సేవా కార్యక్రమాలను రూపకల్పన చేశామని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం చేగొండి పల్లె పార్టీ కార్యాలయంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలు స్వయం ఉపాధితో కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలన్నదే తమ ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ వేడుకల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా క్రింది కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు: పేదలకు సహాయ సహకారాలు అందించడం.అలాగే రక్తదాన శిబిరాల ఏర్పాటు.మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు.అంతేకాకుండా ఈ బృహత్తర కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పోలవరం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు చంద్రబాబు అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. సీఎం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంఘీభావంగా, ఐక్యతతో ఈ వేడుకలను నిర్వహించి పార్టీ బలాన్ని చాటాలని జగదీశ్వరి పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా నీలాద్రి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం మండలంలోని నీలాద్రిపురంలో కొలువైన నీలాద్రి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు రెండు రోజులుగా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను గోపూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. గ్రామస్తులు ఆదివారం స్వామివారి ఆలయానికి 108 పాల బిందెలతో, పంచామృత కలశాలతో ఊరేగింపుగా తరలివచ్చారు. ఉత్సవ మూర్తులకు మూల విరాట్ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, నిత్య హోమాలు, శ్రీ వెంకటేశ్వర మూలమంత్ర సహిత వరలక్ష్మి హవనం, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం విశ్వక్సేనారాధన పుణ్యాహవాచన బలిహరణ శ్రీ భూదేవి ది శ్రీదేవి సమేత శ్రీ నీలాదిరే వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ నెల 20న స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదంగి పవన్ శర్మ, ఏడిద ఫణికుమార్ ఆచార్యులు పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం విశేషం.



# వేడుకగా పైబోయిన వెంకట రామయ్య పుట్టినరోజు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం)**

జనసేన నాయకులు పైబోయిన వెంకటరామయ్య పుట్టినరోజు వేడుకలు పట్టణంలో ఆదివారం కోలాహలంగా సాగాయి. పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో పైబోయిన వెంకట్రామయ్య పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొని పైబోయిన వెంకట్రామయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ నిట్ విద్యా సంస్థ ఎదురుగా పదేళ్లుగా పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని వెంకట్రామయ్య స్వయంగా ప్రారంభించి పాదచారులకు మజ్జిగ పోశారు. అనంతరం పడాల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి, ఏఎంసీ చైర్మన్ చాపల రమేష్, నాయకులు మద్దాల మణికుమార్, పేరిచర్ల మురళీకృష్ణరాజు, అడబాల మురళి, తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ నగర్ డివిజన్ లో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం






### హిందూ చైతన్యమే భారత సంక్షేమం.. రాధా మనోహర్ దాస్

ప్రజా వీక్షణం - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లో ఆదివారం ఉదయం బృందావన్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. హైదర్ నగర్ లోని రామ్ నరేష్ నగర్ బృందావన్ కాలనీ నందమూరి నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, మిత్ర హిల్స్ ప్రశాంత్ నగర్, జై భారత్ నగర్ నాగార్జున హోమ్స్, వర్టెక్స్ గేటెడ్ కమ్యూనిటీల నుంచి సుమారుగా 1500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మహిళలు బాల బాలికలు ఉత్సాహంతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. హిందూ ధర్మం గురించి మన భావితరాలకు తెలియజేయడం మనందరి కర్తవ్యం అని ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన రాధా మనోహర్ దాస్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రిఫ్లెక్షన్ భారత్ సీఈవో అమోఘ్ దేశపతి, ప్రముఖ పాత్రికేయురాలు దేవికా రెడ్డి , అలాగే ఆర్ వాయిస్ సీఈఓ జర్నలిస్ట్ నవత పాల్గొని ప్రస్తుతం హిందువులు ఎదుర్కొంటున్న సవాళ్లు వాటిని అధిగమించటానికి అనుసరించాల్సిన విధానాల గురించి తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ 100 సం. ప్రస్థానం గురించి సంఘ ప్రచారకులు ఉసులమూర్తి వాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారబోయిన రవికుమార్ యాదవ్, వీరు యాదవ్, అంబదాస్, సునీల్ రెడ్డి,వెలగ శ్రీనివాస్ లక్ష్మి, రవికుమార్, ఎన్ వెంకట్, హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు డా. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు స్వాగత సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

### సుతిల్ దారం ఖర్చులు రైతులపై మోపకుండా నిర్వాహకులే బాధ్యత వహించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 రామన్నపేట ప్రతినిధి

వడ్ల కొనుగోలు కేంద్రాలకు మిల్లులు అలాట్ మెంట్ చేసి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలని సుతిల్ ఖర్చులు సెంటర్ నిర్వాహకులు భరించాలని రైతులపై భారం మోపవద్దని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా కొనుగోలు మాత్రం ప్రారంభం కాలేదని ఇప్పటికే మండల వ్యాప్తంగా సుమారుగా 4 లక్షల క్వింటాలు ధాన్యం మార్కెట్లోకి చేరుతుందని రైస్ మిల్లులు అలాట్మెంట్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో జరగలేదని అన్నారు. ప్రభుత్వం ప్రతి క్వింటాలకు సుతిల్ దారం ఖర్చులు ఐదు రూపాయలు ఇస్తున్నా నిర్వాహకులు మాత్రం రైతులకు ఇవ్వడం లేదని మండలంలో ఎనిమిది లక్షల క్వింటాల్ ధాన్యం ఉత్పత్తి అవుతుందని ప్రతి క్వింటాలకు రూ.32 నిర్వాహకులకు ప్రభుత్వం కమిషన్ రూపంలో చెల్లిస్తుందని అన్నారు. నిర్వాహకులు ముందస్తుగానే రైతులకు సుతిల్ దారం అందివ్వాలని ప్రభుత్వం చెల్లించే డబ్బులు అనంతరం తీసుకోవాలని అన్నారు. ఈదురుగాలులు,అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున రైతులు నష్టపోకుండా కొనుగోలుని వేగంతో చేయాలని రైతాంగం దోపిడీకి గురి కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. మార్కెట్లలో కనీస మౌలిక వసతులు కల్పించి కొనుగోలు చేసిన రెండు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని లారీలు,గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి గన్నెబోయిన విజయ భాస్కర్, నాయకులు గొరిగే సోములు, అప్పం సురేందర్,పాలెం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు

### ఈ వేడుకలు కూకట్ పల్లి లో విశేష ఆకర్షణ గా నిలిచాయి

ప్రజా వీక్షణం కూకట్ పల్లి






కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు పలువురు బీజేపీ నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, సామాజిక సంస్థల సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా హాజరై రాజేశ్వరరావును సత్కరించగా, బ్రాహ్మణ సంఘాలు, ఇస్కాన్ ప్రతినిధులు ఆశీర్వచనాలు అందించారు. వివిధ వర్గాల ప్రజలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేశ్వరరావు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండి పేదలకు సహాయం, విద్యార్థులకు ప్రోత్సాహం, వైద్య సహాయం వంటి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు .రాజేశ్వరరావు మాట్లాడుతూ, తనపై ప్రేమాభిమానాలు చూపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజాసేవనే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి రావడం తనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# ఉత్తమ ఆర్థో వైద్యుడు గా అవార్డ్ అందుకున్న పుట్టరాజ్

ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 శేరిలింగంపల్లి ప్రతినిధి

బిహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రిలో రెండు దశాబ్దాలుగా ఆర్థోపెడిక్ వైద్యుడిగా విధులను నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ పుట్ట రాజ్ కు ఉత్తమ ఆర్థో వైద్యుడిగా ఎంపికై అవార్డును అందుకున్నారు. నిత్యం అందిస్తున్న వైద్య సేవలకు గుర్తింపుగా గతంలో పలు స్వచ్ఛంద సంస్థలతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చే ఉత్తమ వైద్యుడిగా అవార్డులను అందుకున్నారు. ఆరోగ్య రక్షణ పై రాసిన పుస్తకాలు యువత విశ్వనాలకు బానిసలు కాకుండా తీసుకోవాల్సిన చర్యలు గ్రామాల్లో చేపట్టిన ఉచిత వైద్య సేవలకు గుర్తింపుగా కర్ణాటక మీడియా క్లబ్ అసోసియేషన్ కర్ణాటక రాష్ట్ర సోషల్ కల్చరల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యుల జాతీయ సదస్సులో పుట్టరాజు వైద్యరత్న అవార్డు అందుకున్నారు. శనివారం రాత్రి నగరంలో పార్క్ హయత్ లో జరిగిన గ్లోబల్ లీడర్షిప్ వేడుకలు ప్రఖ్యాత నటి జయప్రద చేతుల మీదుగా ఆయనను ఘనంగా సన్మానించి ఉత్తమ ఆర్థో అవార్డును అందించారు. ఉత్తమ ఆర్థో వైద్యుడిగా అవార్డును అందుకోవడం పట్ల బీహెచ్ఈఎల్ యాజమాన్యం, పలువురు ఉన్నతాధికారులు కార్మికులు, వైద్యులు పుట్టరాజ్ కు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.




# ప్రగతి ఎన్‌క్లేవ్‌లో ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళన ఉత్సవం





ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 శేరి లింగంపల్లి ప్రతినిధి

అదివారము రోజు మియాపూర్‌లోని ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువత, మహిళలు మరియు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని సామాజిక ఐక్యతను ప్రతిబింబించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఆకర్షణగా నిలిచినవి చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు. ముఖ్యంగా మహిషాసుర మర్దిని నృత్యం, వందేమాతరం నృత్యం, ఓంకారరూపిణి, శ్రీరామ పట్టాభిషేకం,ఆనంద తాండవం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామిజీ , హిందూ ధర్మ మహత్యాన్ని వివరించి, శాంతి మరియు ఆరోగ్యానికి యోగ ముద్రల ఆచరణతో పాటు పౌర బాధ్యతలను పాటించాలని సందేశమిచ్చారు. ఆయన సందేశం సభికులను ఆలోచింపజేసింది.విశిష్ట అతిథి రాజేశ్వరి బుద్ధిరాజు , పంచ పరివర్తన అంశాన్ని వివరిస్తూ కుటుంబ విలువలు, పౌర బాధ్యత, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించారు. అలాగే శ్రీరాముని ధర్మబోధను ప్రస్తావిస్తూ, ధర్మం కోసం యుద్ధం కొన్ని సందర్భాల్లో తప్పనిసరి అయినప్పటికీ, ప్రాణ నష్టం తగ్గించే విధంగా ఆచరణలో ఉండాలని సూచించారు.మరో విశిష్ట అతిథి రాంపల్లి మల్లికార్జున్ , హిందూ ధర్మ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు. స్వామి వివేకానంద ఆలోచనలు మరియు కార్యాచరణను గుర్తుచేస్తూ, యువత మంచి మార్గంలో నడవాలని ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా సాంస్కృతిక చైతన్యం, హిందూ ఐక్యత, ధర్మ మార్గం పట్ల ప్రజల్లో మంచి స్పందన ఏర్పడింది. ఆకర్షణీయంగా అలంకరించిన వేదిక మరియు సమగ్ర ఏర్పాట్లు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.హిందూ సమ్మేళన ఉత్సవ సమితి, బాలాజీ బస్తీ, మియాపూర్ సభ్యులు వాలంటీర్లు ఎంతో కృషితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించి సేవా భావాన్ని చాటిచెప్పారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రేక్షకులు నిర్వాహకులను అభినందిస్తూ, ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ వారి అగ్నిమాపక వార్షికోత్సవం

జగ్గంపేట ప్రజా వీక్షణం కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 19

అగ్నిమాపక కేంద్రం నుండి అగ్నిమాపక అధికారి, సిబ్బంది, వాహనం తో బయలుదేరి వెళ్ళి సాయి హాస్పిటల్ కమ్యూనిటీ హెల్త్ మరియు కార్తికేయ హాస్పిటల్ వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించి అగ్ని ప్రమాదాలు ఏర్పడినప్పుడు వాటిని ఎలా నివారించాలో డెమో చేసి చూపించడం జరిగినది. తదుపరి ఆయా ప్రాంతాలలో కరపత్రాలను పంచడమయినది .ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఫైర్ ఆఫీసర్ ఆర్ చంద్ర శేఖర్ , పి శ్రీనివాస రావు , కె వి విశేఖర్ , డి .నానాజీ , ఎన్ వి వి ఎస్ నారాయణ , ఎం. సురేష్, డి. వెంకటేష్, పాల్గొన్నారు.....



# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

## సమాజ సేవలో ముందున్న వారిని ప్రోత్సహించడం అందరి బాధ్యత -- చక్క బ్రదర్స్

**ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి**

చక్క బ్రదర్స్,చక్క పకీరప్ప, చక్క శ్రీను,నాగప్ప,ఎడెల్లీ సన్నీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీతలు బి. ఆదినారాయణ,ఎస్.శేఖర్,టి. సాలప్పలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చక్క బ్రదర్స్ మాట్లాడుతూ,సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తులను గౌరవించడం ఎంతో అవసరమని తెలిపారు.దళితుల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తున్న ఈ అవార్డు గ్రహీతలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం స్థాపనకు ఇలాంటి వ్యక్తుల సేవలు మరింత అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.



# పలుస.శంకర్ గౌడ్ కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు

## పలుస.శంకర్ గౌడ్ జిల్లా సాహితి కళ వేదిక జిల్లా అధ్యక్షులు

**ప్రజా వీక్షణం. ఏప్రిల్ 19. వనపర్తి జిల్లా ప్రతినిధి.**

19-04-2026నాడు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ.హైదరాబాద్ వారు, వనపర్తి చెందినా పదవీ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సాహిత్య కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస.శంకర్గౌడ్కు దక్షిణ భారతదేశ స్ఫూర్తి అవార్డు తో, బిర్లా ప్లానెటోరియం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో అందించారు. శంకర్ గౌడ్ 36ఏళ్లలో ఎక్కడ పనిచేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగింది. అక్షర దీక్ష ,నైతిక విలువలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, పుస్తక ప్రచారం యాత్ర,సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అనేక కార్యక్రమాల ద్వారా విద్యా అభివృద్ధి కోసం కృషి చెసారు. సాహిత్య కళా వేదిక ద్వార సాహిత్య కార్యక్రమాలు, యువ రచయితలకు,కళాకారులకు ప్రోత్సాహం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,ఎటికాల పురుషోత్తం వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య , సినీ కళాకారులు, పృథ్వీ రాజ్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం కమల మనోహర్, పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




# హెచ్ఎండిఏ లేఅవుట్లు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు

**ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా ఎన్ ఎఫ్ సి నగర్ చందుపట్ల గూడ గ్రీన్ వ్యాలీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ లో గ్రీన్ వ్యాలీలో నివసిస్తున్న ప్రజలు కొంతకాలంగా కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంచర్ నిర్వాహకుడు హరీష్ అమ్మకపు సమయంలో హామీలు ఇచ్చిన సౌకర్యాలు కల్పించకపోవడంతో పూర్తిగా విఫలమయ్యారని కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమైన డ్రైనేజీ పైప్ లైన్ సమస్య పూర్తిగా లేకపోవడం వెంచర్ కు కట్టవలసిన పెండింగ్ కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం ఎటువంటి అనుమతులు లేకుండా మీటర్ లేకుండా ఇల్లు కట్టడం జరిగిందని అన్నారు వెంచర్ కు రోడ్డు మార్గం కూడా వేస్తా అని చెప్పి ఇంతవరకు ప్రహరీ గోడ నిర్మించకపోవడం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తారని చెప్పి హామీలిచ్చి ఇంటి ఓనర్లను స్వయంగా ఇల్లు కట్టుకోకుండా తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు హెచ్ఎండిఏ రేరా అప్రూవల్ ప్లాట్లును రిలీజ్ చేస్తున్నారు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన ను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి కవిత పద్మ ఉదయ్ కృష్ణ భరత్ ఓంకార్ సంతోష్ మహేష్ ఫణి శ్రీను చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



# ఎస్ వై ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు

## ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 ఘట్కేసర్ ప్రతినిధి**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ 8వ డివిజన్ పోచారం పరిధిలో పలుచోట్ల ఎస్.వై.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామల సందీప్ రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాలను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సామల యాది రెడ్డితో కలిసి ప్రారంభించారు.యువ నాయకులు సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ... రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల రోడ్ల మీదకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఉపశమనం కలిగించేందుకే ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన సందీప్ రెడ్డిని మరియు వారి కుటుంబాన్ని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కనీసం తాగడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.గతంలో కేసీఆర్ హయాంలో నీటి కష్టాలు లేవని, మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బద్దం జగన్మోహన్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్స్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు




# బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశం

**తుర్కపల్లి ఏప్రిల్ 19, ప్రజా వీక్షణం న్యూస్**


యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆదివారం భువనగిరి ఎస్.వి.హోటల్ లో తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశం లో బెల్లి లలితక్క కుమారుడు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, లలితక్క అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ బెల్లి లలితక్క అమరురాలై ఏళు గడుస్తున్నా.. తెలంగాణ సాధించుకున్నా తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన బెల్లి లలితక్క విగ్రహాన్ని నెలకొల్పుకోలేక పోవటం పట్ల విషాదం, విస్మయం వ్యక్తం చేశారు. బెల్లి లలితక్క త్యాగనిరతిని, పోరాట పటిమను ఎత్తిపట్టి ఆమె ఆశయాల సాధన కోసం కృషి చేయాలని అందరూ చేయి చేయి కలిపారు. ఆ క్రమంలోనే రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం కృషి చేయాలని తీర్మానించారు అని అన్నారు. విగ్రహ ఏర్పాటుకోసం గాను.. విగ్రహ ఎంపిక కమిటీ, విగ్రహ ఏర్పాటు స్థల ఎంపిక కమిటీ, వనరుల కమిటీ ఏర్పాటయ్యాయి. ప్రధానం..విగ్రహ సన్నాహక కమిటీ సమన్వయ కర్తలుగా బెల్లి లలితక్క కుమారుడు సూర్యప్రకాష్, జన్ని వెన్నెల వ్యవహరించనున్నారు. అలాగే... బెల్లి లలితక్క జీవిత, పోరాట చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఓ పుస్తకాన్ని కూడా తీసుకురావాలని నిర్ణయించారు. పుస్తకం కోసం రచనలు, బెల్లి లలితక్కతో ఉన్న జ్ఞాపకాలు, అనుభవాలను ప్రతి ఒక్కరూ రాసి పంపాలని కోరారు. బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సమావేశంలో పాల్గొన్న ప్రముఖుల్లో.. భట్టు రామచంద్రయ్య,సామ మల్లారెడ్డి,తంగెళ్లపల్లి రవికుమార్, పూస శ్రీనివాస్, భువనగిరి శ్రీనివాస్ నేత, శ్రీనివాసా చార్యులు, దయ్యాల రామనర్సయ్య, ఏశాల అశోక్, పుట్ట వీరేష్ యాదవ్, ఎల్లముల జంగయ్య,పాశపాక మహేశ్, ఆరుముళ్ల రమేష్,శ్రీరాం మురళీకృష్ణ,చిలుకల రమేష్,ఊదరి సతీష్, ఏషాల అశోక్, నక్కల చిరంజీవి యాదవ్, కైరం కొండ వెంకటేష్, భూక్యా సంతోష్ నాయక్, పాక జహంగీర్, ర్యాకల రమేష్, రాసాల బాలస్వామి, రాసాల దయాకర్, రాసాల నర్సింహా, జింకల శ్రీనివాస్ యాదవ్,మేకల బాలు, శ్రీరామ్ శరత్, ఎండి బాబు, రామ్ రాజ్, భరత్, ముక్కర్ల వెంకటేష్,శ్రీనివాస్, మహేష్, రఫియొద్దీన్, మేకల ఆంజనేయులు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు .




# ప్రాణాలకు తెగించి చాకచక్యంగా యువతి ప్రాణాన్ని కాపాడిన కూకట్పల్లి పోలీసులు..

## సమయస్ఫూర్తితో స్పందించి యువతి ప్రాణాలు కాపాడిన పోలీస్ లను అభినందించిన సైబరాబాద్ ఉన్నతాదికారులు

**ప్రజా వీక్షణం- కూకట్ పల్లి**



కుటుంబ సమస్య లతో ఐడిఎల్ చెరువు లో దూకి ఆత్మహత్య ప్రయత్నించిన, 20 ఏళ్ళ డిప్లొమా విద్యార్థిని, కూకట్ పల్లి పోలీస్ లు చాకచక్యంగా రక్షించారు. ఆదివారం ఉదయం డయల్-100 ద్వారా సమాచారం అందుకున్న వెంటనే కూకట్పల్లి పోలీసులు ఆలస్యం చేయకుండా ఘటనాస్థలికి చేరుకు న్నారు. ఎస్ఐ చంద్రశేఖర్, ఎస్ఐ దీక్షిత, తక్షణమే స్పందించి యువతిని గుర్తించారు. అప్పటికే ఆమె సరస్సు మధ్యలో ఉండగా, పోలీసులు సమయస్ఫూర్తితో, ధైర్యసాహ సాలతో సరస్సులోకి ప్రవేశించి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు .అనంతరం యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి, సురక్షిత ప్రదేశానికి తరలించారు. ప్రస్తుతం ఆమె తన ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు ఇష్టపడటం లేదు.సైబరాబాద్ పోలీసులు మరోసారి ప్రజల ప్రాణ రక్షణలో తమ నిబద్ధతను, వేగవంతమైన స్పందనను, మానవతా దృక్పథాన్ని చాటిచెప్పారు...

# మహిళాల 33% రిజర్వేషన్ బిల్లు ఆగిపోవడం మహిళల ఆశలకు పెద్ద దెబ్బ

## చిన్నపాక పద్మ శ్రీనివాస్ సూర్యప్రభ ఆగ్రో ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్

**ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 హైదరాబాద్ ప్రతినిధి**



దేశంలోని మహిళలు ఎన్నో దశాబ్దాలుగా ఎదుగుతున్న మహిళల 33% రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో మెజార్టీ ఓటింగ్ లేకుండా ఆగిపోవడం చాలా బాధాకరమని దళిత రత్న అవార్డు గ్రహీత సూర్య ప్రభ ఆగ్రో ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్నపాక పద్మ శ్రీనివాస్ అన్నారు మహిళలకు రాజకీ యంగా సమాన అవకా శాలు కల్పిం చేందుకు ఈ బిల్లు ఎంతో కీలకమైందని ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా మహిళా సాధికారతకు బలమైన అడుగని ఆమె పేర్కొన్నారు కానీ ఈ బిల్లు ను ముందుకు తీసుకు రాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఆలస్యం చేయడం భారతీయ మహిళలపై జరుగు తున్న అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి దేశ నిర్మాణంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం సరైన ప్రాతినిధ్యం దక్కకపోవడం విచారకరమన్నారు మహిళల ఓట్లతో గెలిచే నాయకులు మహిళల హక్కుల విషయంలో మాత్రం మౌనం పాటించడం బాధాకరమని అన్నారు పార్లమెంట్లో ఈ బిల్లు ఆగిపోవడం అనేది కేవలం ఒక బిల్లు నిలిచిపోవడం కాదు కోట్లాది మహిళల ఆశలు నిలిచిపోవడమేనని దశాబ్దాలుగా సాగుతున్న రాజకీయ కుట్రల్లో భారతీయ మహిళను అలసిపోయేలా చేసి వెనక్కి నెట్టె ప్రయత్నం జరుగుతోందని ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థాలను పక్కనపెట్టి మహిళల హక్కులను గౌరవించి మహిళా రిజర్వేషన్ బిల్లును భవిష్యత్తులో అయినా ఆమోదించాలని మహిళల గౌరవం సమానత్వం నాయకత్వానికి ఇది చారిత్రాత్మక అవసరమని దళితరత్న అవార్డు గ్రహీత సూర్య ప్రభ ఆగ్రో ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిన్నపాక పద్మ శ్రీనివాస్ అన్నారు.

# వర్గ, సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి నివాళి..

## యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్

**ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 శేరిలింగంపల్లి**

దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి వర్గ,సామాజిక జమిలి పోరాటాల బలోపితమే కామ్రేడ్ మహ్మద్ గౌస్ కి నివాళి అర్పించడమే అని యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్. చంద్రశేఖర్ అన్నారు. యంసిపిఐ(యు) మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్, ముజఫర్ అహ్మద్ నగర్ లోని ఎం సి పి ఐ యు ఆఫీస్ తాండ్ర రామచంద్రయ్య భవన్ లో మహమ్మద్ గౌస్ కి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... మనదేశంలో తరతరాలుగా దోపిడి వ్యవస్థతో పాటు కుల,మత అణిచివేత అసమానతల వ్యవస్థ ఉందని అన్నారు. దోపిడి,అవినీతి రహిత భారత సమాజం ఉండే విధంగా విప్లవం సాధించాలంటే మనిషి మనిషికి అడ్డుగోడలుగా ఉన్న కుల వ్యవస్థను రూపుమాపాలని అప్పుడే సమానత్వంతో కూడిన వ్యవస్థ సాధ్యమైతుందని కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశించారని అన్నారు. అందుకు యంసిపిఐ(యు) కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్య కోసం ఆయన నిరంతరం తపించారని గుర్తు చేశారు. అలాగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,అమర జీవులు కామ్రేడ్స్ మద్ది కాయల ఓంకార్,భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి ఎన్) ల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూనే భారతదేశంలో వర్గ,సామాజిక పోరాటాల బలోపేతానికి తన చివరి వరకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మనువాద మతోన్మాద చర్యలకు, రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలంటే దేశంలో,రాష్ట్రంలో వర్గ,సామాజిక జమిలి పోరాటాలు బలోపేతం కావాలని అన్నారు. కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కూడా ఇదే ఆశించి చివరి వరకు అలుపెరగకుండా కృషి చేశారని అన్నారు. వర్గ సామాజిక జమిలి పోరాటాల బలోపేతమే కామ్రేడ్ మహమ్మద్ గౌస్ కి మనం అర్పించే ఘనమైన నివాళి అని ముగించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య , వనం సుధాకర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్, పల్లె మురళి, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పి.భాగ్యమ్మ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్ యార్లగడ్డ రాంబాబు,పి యాదగిరి,ఎస్ లక్ష్మణ్ శ్యాంసుందర్, పార్టీ సభ్యులు కే రాజు, జి శివాని, అప్సర్ బేగం,వి.రాధ,బి రవి, ఎం రాములు, ఎస్ రాజు, గురువయ్య, కే చొక్కాం, దప్పు రాజు, ఎం నరసింహ, తదితరులు హాజరై మహమ్మద్ గౌస్ కి ఘనంగా నివాళులు అర్పించారు.



# ఉదయిస్తున్న వేళ- అస్తమించిన రెండు నిండు ప్రాణాలు

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు. తల్లి కుమారుడు మృతి.

ప్రజా వీక్షణం. ఏప్రిల్ 19.అడ్డాకుల.



మహబూబ్ నగర్ జిల్లా,అడ్డాకుల మండల శివారు, ఆదివారం తెల్లవారుజామున సుమారు 6::15 కు, హెచ్ పి. పెట్రోల్ బంక్ సమీపాన జాతీయ రహదారి 44 పైన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని(TN.52M.1776) వెనక నుంచి కారు(TS.32E.6167)ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ప్రమాద ఘటనపై ఎస్ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం... వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి చెందిన ప్రకాష్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో దైవ దర్శనం నిమిత్తం యాదగిరిగుట్టకు నేడు(ఆదివారం)ఉదయం బయలుదేరినట్టు తెలిపారు. అడ్డాకుల శివారు లోని హెచ్ పీ. పెట్రోల్ బంక్ సమీపాన తెల్లవారుజామున 6:15 నిముషాలకు జాతీయ రహదారిపై యూపీ రాష్ట్రానికి చెందిన అరటి పండ్ల లోడుతో ఆగి ఉన్న లారీని, వెనకనుంచి కారు బలంగా డీ కొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు. కారులో ప్రయాణిస్తున్న నందిని తో పాటు, నాలుగు నెలల కుమారుడు కన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన భర్త ప్రకాష్ రెడ్డిని 108 అంబులెన్సు లో వెంటనే వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కారులో ఇరకుపోయిన మృత దేహాలను అతి కష్టం మీద బయటకి తీసి, మహబూబ్ నగర్ మార్చురికి తరలించారు. యాక్సిడెంట్ జరిగిన వెంటనే స్వామీ పాతాళ పోలీస్ వారికి, టోల్గేట్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటా హుటిన సంఘటన చేరుకొని ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డాకుల ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

# పదవి విరమణ కేవలం పదవికి మాత్రమే, వయసు కాదు

## సురభి. శ్రీనివాసులు ఉద్యోగ పదవీ విరమణ అభినందన సభ.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న: జూపల్లి. కృష్ణారావు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి

ప్రజా వీక్షణం. ఏప్రిల్ 19. వనపర్తి జిల్లా ప్రతినిధి.

వనపర్తి జిల్లా కేంద్రంలో, ఆర్.జి .గార్డెన్ నందు, సురభి శ్రీనివాసులు స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రము యుపిఎస్ మున్ననూరు, గోపాల్పేట మండలం గారి, ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి.కృష్ణారావు గారు పాల్గొని ఘనంగా సన్మానించి, ఏజీ ఆఫీస్ హైదరాబాదు నుండి మంజూరు అయి వచ్చిన పెన్షన్ , కమ్యూటేషన్ మరియు గ్రాట్యుటీ ధ్రువపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సురభి శ్రీనివాసులు గారు 37 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగింది. అలాగే ఎక్కడ పనిచేసిన అక్కడి ప్రజలతో మమేకమై వారి యొక్క అవసరాలను తీర్చడానికి ముందు ఉండేవారు. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగినటువంటి సురభి శ్రీనివాసులు ఉద్యోగానికి మాత్రమే విరమణ ఆ తర్వాత భావి జీవితమంతా కూడా ప్రజలలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు సూగూరు. వరప్రసాదరావు మాట్లాడుతూ... 37 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో అటు ఉపాధ్యాయ సంఘంలో కీలక పదవులు నిర్వహిస్తూ , మరోవైపు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి ఎనలేని కృషి చేశారని తెలియజేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ విరమణకు ముందే ఏజీ ఆఫీస్ హైదరాబాదు నుండి విచ్చేసిన పెన్షన్, కమ్యూటేషన్ గ్రాట్యుటీ ధ్రువపత్రాన్ని జూపల్లి.కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ మంత్రి చేతులమీదుగా అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్టీయూ సంఘం ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, పెద్ద ఎత్తున పాల్గొని, ఘనంగా సన్మానించడం జరిగింది.



# గొప్ప కొండబాబు యాదవ్ ఆధ్వర్యంలో లిఇంటింటా కాంగ్రెస్ జెండా జయహో కాంగ్రెస్

ప్రజా వీక్షణం రంపచోడవరం ఏప్రిల్ 19



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొల్లేరు గొంప కొండబాబు యాదవ్, ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిస్తాము ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గొంప కొండబాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 25తారీకు నుండి"ఇంటింటికి కాంగ్రెస్ జెండా అనే నినాదంతో నియోజకవర్గ మొత్తం జెండా పండుగగా నిర్వహిస్తాం"ఈ కార్యక్రమాన్ని గంగవరం మండలం మా మొల్లేరు స్వగ్రామునందు ఓం శ్రీ కాటు మహేశ్వర స్వామి, బంగారు పాపయ్యమ్మ వారిచే ఆలయంలో పూజలు జరిపించి అదే గ్రామంలో అంబేద్కర్ నగర్ వీధి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల వైఫల్యం ప్రజలకు తెలియజేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలోని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పరిచే విధంగా ప్రజలను సన్నద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు గిడుగు రుద్రన్న గారి యువసేన గొంప కొండబాబు యాదవ్ రంపచోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మొల్లేరు...

# డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ ఎండి.అవేజ్

మెట్ పల్లి ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం):



ఏఐసిసి నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్న్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పత్తి నియోజ కవర్గానికి కాంగ్రెస్ పార్టీ మండల కార్యవ ర్గానికి గ్రామ శాఖ కార్యవర్గానికి , పట్టణ శాఖ కార్యవర్గం, మరియు వార్డ్ కార్యవర్గం ,బూత్ శాఖ కార్యవర్గానికి ,బూత్ లెవెల్ ఏజెంట్స్ నియమించడానికి డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల కోఆర్డి నేటర్ గా ఎండి.అవేజ్ ను నియమిస్తూ శనివారం రోజున పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఎండి అవేజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను సువర్తవం తంగా నిర్వహిస్తూ డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించి బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని ప్రతిష్టవంతంగా నిర్వహిస్తానని అన్నారు నాకు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గా నియమించిన గౌరవ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళా బిల్లుకు వ్యతిరేకించిన పార్టీలకు బుద్ధి చెప్పండి

## ఎస్.రమేష్ బిజెపి మండల సీనియర్ నాయకులు

ప్రజా వీక్షణం. ఏప్రిల్ 19.పెద్దమందడి.వనపర్తి జిల్లా ప్రతినిధి.



మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం. లో భాగంగా. భారత ప్రభుత్వము మన ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు బిల్లు పెడితే. కొన్ని స్వార్థపూరిత రాజకీయ నాయకులు. కుటుంబ పాలనలో ఉన్నటువంటి వ్యక్తులు వ్యతిరేకించడం దురదృష్టకరం అని పెద్దమందడి బిజెపి సీనియర్ నాయకులు ఎస్. రమేష్ అన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లా డుతూ ...గతంలో దీవె గౌడ 1996 . 98. 99. 2002లో వాజ్పేయి ప్రభుత్వంలో కూడా మహిళా బిల్లును వ్యతిరేకిం చడము జరిగింది. కుటుంబ పార్టీలే వ్యతిరేకిస్తు న్నాయి. ఇప్పటికి కూడా పార్టీలలోను మార్పు లేదు. డీలిమిటేషన్లో. ఎవరికి అన్యాయం జరగదు. 50%. అన్ని రాష్ట్రాల్లో వర్తిస్తుంది. మహిళలకు. అన్యాయం జరుగుతుంది. మహిళలకు కూడా చట్టసభలో. స్థానం కల్పించాలని ఆలోచనతోనా. కేంద్ర ప్రభుత్వము. పార్లమెంతో బిల్లు పెడితే.. కాంగ్రెస్ నాయకులు. మమత బెనర్జీ. స్టాలిన్. అఖిలేష్ యాదవ్. మరికొందరు. బిల్లును వెతికించారు.370ఆర్టికల్ రద్దును కూడ వ్యతిరేకించాయి. డిజిటల్ పేమెంట్ ను వ్యతిరేకించారు. త్రిబుల్ తన కూడా వ్యతిరేకించారు. ఇట్లాంటి పార్టీలకు. రానున్న రోజుల్లో మహిళలు. తగిన బుద్ధి చెప్తారు అని పెద్దమందడి బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఎస్.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడం స్కాలర్స్ కళాశాల సొంతం

## డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

ప్రజా వీక్షణం. ఏప్రిల్ 19.వనపర్తి జిల్లా ప్రతినిధి.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వనపర్తి పట్టణంలో గల స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు విద్యార్థులకు శాలువతో సన్మానించారు.డాక్టర్.చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ.. స్కాలర్స్ కళాశాలకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 1991 ఇప్పించానని అన్నారు. కళాశాల యజమాన్యం డాక్టర్.జగదీశ్వర్, డాక్టర్. వరప్రసాద్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి గార్లు తమ తమ సబ్జెక్టుల నైపుణ్యాలతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మీరే భవిష్యత్ భారత నిర్మాతలు కాబట్టి లక్ష్యాలను ఉన్నతంగా పెట్టుకొని ఉన్నతంగా ఎదిగి పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలని కోరారు. ఉన్నతంగా ఎదిగిన మీరు కష్టపడి చదివించిన మీ తల్లిదండ్రులను మరవకుండా ,మీకు ఉన్నత విద్యను బోధించిన ఉపాధ్యాయులను మరువకూడదు అని అన్నారు. చీజుజు,××,జీజుజు,చీ×ు ఫలితాలలో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించి స్కాలర్స్ కళాశాలకువనపర్తి జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి మహాలక్ష్మి 993, ప్రథమ సంవత్సరం బైపిసి పల్లవి437, నిమ్ర అప్సన్437, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నర్మద 992 ప్రథమ సంవత్సరం ఎంపీసీ బన్నీ 463 మార్కులు సాధించిన విద్యార్థులను డాక్టర్.చిన్నారెడ్డి గారు శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, మణిగిల్ల బాల్ రాజు, సిరివాటి సురేష్, యుగంధర్ రెడ్డి, రామ్ సింగ్ నాయక్,తదితరులు పాలుగోన్నారు.




# హఫీజ్ పెట్ డివిజన్ ప్రకాష్ నగర్ స్మశాన వాటిక అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకులు గౌతమ్ గౌడ్ ప్రత్యేక దృష్టి

ప్రజా వీక్షణం ఏప్రిల్ 19 శేరి లింగంపల్లి ప్రతినిది

ఈరోజు ఉదయం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ స్మశాన వాటికను బాలింగ్ గౌతమ్ గౌడ్ స్వయంగా సందర్శించారు ప్రకాష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సాగర సంగం మరియు క్రిస్టియన్ సంఘం సభ్యుల విన్నపం మేరకు స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ప్రతాప్ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ మల్లేష్ పాల్గొన్నారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, స్మశాన వాటికలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి గౌతమ్ గౌడ్ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షులు చింతకింది పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ముదిరాజు,బెనర్జీ రాజారాం ఆంజనేయులు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# మోటకొండూరులో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరును అరికట్టాలి

- మోటకొండూరులో ఇండ్ల నుండి రోడ్డు మీదికి ప్రవహిస్తున్న మురుగు నీరును అరికట్టాలి
- పట్టణంలో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ నిర్మించాలి
- కొల్లూరి ఆంజనేయులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డిమాండ్

మోటకొండూర్, ఏప్రిల్ 19 (ప్రజా వీక్షణం):

మోటకొండూరు మండలం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోమోట కొండూరు నుండి వర్టూరు కి వెళ్లే దారిలో కట్టే మిషన్ దగ్గర మురుగు వాటర్ తో నిండి గుంతల మయంగా మారిన రోడ్డును స్థానిక నాయకులతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పరిశీలించి ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొంత మేరకే అండర్ డ్రైనేజీ ఉండి మిగతా ఏరియాలలో అండర్ డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్ల నుండి ఇంకుడు గుంతలు నిండి రోడ్ల మీదికి మురుగు నీరు ప్రవహిస్తుందని ఆయన అన్నారు.

నీరు ప్రవహించి గుంతల మయంగా రోడ్లు మారడంతో నిత్యం మండల కేంద్రానికి వస్తున్న ప్రజలు వాహనదారులు పట్టణంలో ఉన్నటువంటి ప్రజలు పాదాచార్లు రైతులుకు గుంత వద్ద పోవడానికి రావడానికి ఇబ్బందిగా ఉన్నదని ఇప్పటికే గుంత వద్ద దోమలు ఈగలు వ్యాపిస్తున్నాయని వెంటనే ఇండ్ల నుండి వస్తున్న మురుగు నీరును అరికట్టాలని పట్టణ కేంద్రంలో అన్ని వార్డులలో పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ నిర్మించాలని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ అధికారులను కోరారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వెంటనే మౌలిక వసతులు కల్పించి ప్రయాణికులకు అందుబాటులో తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి వడ్డేబోయిన మహేందర్ పట్టణ సహాయ కార్యదర్శి చెరుకు అనిల్ తాడబోయిన కిష్టయ్య సంగు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు





# కూకట్‌పల్లి లో ఘనంగా బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు..

## శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు కంచి మహేందర్

ప్రజా వీక్షణం - కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపగా, నాయకులు, కార్యకర్తల సమూహంతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫతేనగర్ నగర్‌కు చెందిన బీజేపీ కార్యకర్తలు, యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, వడ్డేపల్లి రాజేశ్వరరావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు అందించడం, శాలువాలతో సత్కరించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడుతూ, ఆయన నాయకత్వం కూకట్‌పల్లి ప్రాంతంలో బీజేపీకి మరింత బలాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకలు కేవలం జన్మదిన కార్యక్రమంగా కాకుండా, పార్టీ ఐక్యతను, కార్యకర్తల ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా విజయవంతంగా నిలిచాయి..



ప్రజావీక్షణం
దినపత్రిక
SPORTS/ BUSINESS
20 సోమవారం, ఏప్రిల్ 2026
www.prajaveekshanam.in

# అమెరికాకు పాక్ ఆర్మీ చీఫ్ ఝలక్.. ఇరాన్‌తో రహస్య సైనిక ఒప్పందాలు!

**ఇరాన్‌తో అసీమ్ మునీర్ బంధం బలపరుస్తున్నారని వెల్లడి**

**సంచలన నివేదిక విడుదల చేసిన అమెరికా ఇంటెలిజెన్స్**

**ఇరాన్ నుంచి డ్రోన్లు, క్షిపణులు కొనేందుకు మునీర్ ప్రయత్నాలు**

**తామిచ్చే నిధులు ఇరాన్‌కు చేరవచ్చని అమెరికా ఆందోళన**

**టెహ్రాన్‌లో పనిచేసినప్పటి నుంచే మునీర్‌కు ఇరాన్‌తో రహస్య సంబంధాలు**

పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అసిమ్ మునీర్ వైఖరి అమెరికాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఇరాన్‌తో ఆయనకున్న పాత సంబంధాలు, ప్రస్తుత సైనిక ఒప్పందాలపై అమెరికా నిఘా వర్గాలు విడుదల చేసిన ఒక నివేదిక సంచలనంగా మారింది. పాక్ ఆర్మీ చీఫ్‌గా మునీర్ తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికా ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆ నివేదిక హెచ్చరించింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్.. అమెరికా లేదా సౌదీ అరేబియా సాయం కోసం ఎదురుచూడకుండా ఇరాన్ వైపు మొగ్గు చూపడం వెనుక మునీర్ వ్యూహం ఉందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఇరాన్‌కు చెందిన అత్యాధునిక డ్రోన్లు, షహెద్ క్షిపణి వ్యవస్థలను పాక్ సైన్యంలోకి చేర్చుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో టెహ్రాన్‌లో పాక్ డిఫెన్స్ అటాచీగా పనిచేసినప్పటి నుంచే మునీర్‌కు ఇరాన్ సైనిక నాయకత్వంతో బలమైన సంబంధాలు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామాలు వాషింగ్టన్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉగ్రవాద వ్యతిరేక పోరాటం పేరుతో అమెరికా ఏటా పాకిస్థాన్‌కు భారీగా నిధులు అందిస్తోంది. ఇప్పుడు మునీర్ చర్యల వల్ల ఆ నిధులు పరోక్షంగా అమెరికా వ్యతిరేక దేశమైన ఇరాన్‌కు లేదా ఆ దేశ మద్దతున్న ఉగ్రసంస్థలకు చేరే ప్రమాదం ఉందని భయపడుతోంది. తన పాత పరిచయాలతో మునీర్ ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (×=+జ)తో రహస్య సమావేశాలు జరుపుతున్నారని, దీనివల్ల పాక్ అణు రహస్యాలు ఇరాన్‌కు చేరే ప్రమాదం కూడా ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం మీద, జనరల్ మునీర్ వైఖరి పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా మరింత ఒంటరిని చేసే అవకాశం ఉందని, ఆయనపై అమెరికా కఠిన ఆంక్షలు విధించవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సౌదీని కాదని ఇరాన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం గల్ఫ్ దేశాలతో పాక్ సంబంధాలను దెబ్బతీస్తుందని కూడా నివేదికలో పేర్కొన్నారు.



# ఉక్రెయిన్ రాజధానిలో ఆగంతకుడి నరమేధం

**ఆగంతకుడి దాడిలో కీవ్‌లో ఆరుగురు పౌరుల మృతి**

**రష్యాలో పుట్టిన నిందితుడిని హతమార్చిన పోలీసులు**

**ఘటనను ఉగ్రవాద చర్యగా ప్రకటించిన ఉక్రెయిన్**

యుద్ధ వాతావరణం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో మరోసారి రక్తపాతం జరిగింది. శనివారం జరిగిన కాల్పుల ఘటనలో ఆరుగురు మరణించగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. నగరంలోని హోలోసీవ్స్కి జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. 58 ఏళ్ల నిందితుడు తొలుత తన అపార్ట్‌మెంట్‌కు నిప్పంటించాడు. ఆ తర్వాత ఆటోమేటిక్ తుపాకీతో వీధుల్లోకి వచ్చి కనిపించిన వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ దాడిలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అనంతరం నిందితుడు సమీపంలోని ఓ సూపర్ మార్కెట్‌లోకి ప్రవేశించి, అక్కడున్న వారిని బందీలుగా చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడితో దాదాపు 40 నిమిషాల పాటు చర్చలు జరిపారు. అయితే, చర్చలు విఫలం కావడంతో పాటు లోపల బందీగా ఉన్న ఒకరిని అతను కాల్చి చంపడంతో స్పెషల్ ఫోర్స్ పోలీసులు లోపలికి ప్రవేశించి నిందితుడిని హతమార్చారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో మహిళ మృతి చెందడంతో మొత్తం మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్పందించారు. నిందితుడు రష్యాలోని మాస్కోలో జన్మించాడని, గతంలో నేర చరిత్ర ఉందని తెలిపారు. ఆశ్చర్యకరంగా, అతని వద్ద తుపాకీకి లైసెన్స్ కూడా ఉందని వెల్లడించారు. గాయపడిన వారిలో ఒక చిన్నారి కూడా ఉందని మేయర్ విటాలీ క్లిట్స్కో తెలిపారు. ఉక్రెయిన్ భద్రతా సంస్థ ఈ దాడిని ఉగ్రవాద చర్యగా నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ప్రస్తుతం కీవ్ నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.




# కుక్కల బారి నుంచి జింకను రక్షించి.. ఆపై దానిని వండి తినేసిన గ్రామస్థులు

**ఛత్తీస్‌గఢ్‌లో మచ్చల జింకను చంపిన గ్రామస్థులు**

**కుక్కల దాడి నుంచి కాపాడి, ఆ తర్వాత వండుకు తిన్న వైనం**

**ఐదు ఇళ్లపై అటవీశాఖ అధికారుల దాడులు**

**జింక మాంసం స్వాధీనం, ఐదుగురి అరెస్ట్**

**వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు**

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు గ్రామస్థులు కుక్కల బారి నుంచి ఓ మచ్చల జింకను కాపాడారు. అయితే, ఆ తర్వాత దానిని చంపి, వండుకుని తిన్నారు. రాయ్‌గఢ్ జిల్లాలోని దెలారి గ్రామంలో జరిగిందీ ఘటన. సమీప అడవి నుంచి ఆహారం, నీటి కోసం ఓ మచ్చల జింక దారి తప్పి గ్రామంలోకి వచ్చింది. అది ఊళ్లోకి ప్రవేశించగానే ఓ కుక్కల గుంపు దానిపై దాడి చేసి గాయపరిచింది. ఇది గమనించిన కొందరు గ్రామస్థులు మొదట కుక్కలను తరిమికొట్టి జింకను రక్షించారు. కానీ, ఆ తర్వాత వారి ఆలోచన మారింది. గాయపడిన జింకను చంపి, దాని మాంసాన్ని గ్రామస్థులంతా పంచుకున్నారు. గ్రామంలోని కొన్ని ఇళ్లలో జింక మాంసం వండుకుని తింటున్నారన్న రహస్య సమాచారం అటవీ శాఖ అధికారులకు అందింది. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు దాడులు నిర్వహించారు. ఐదు ఇళ్ల నుంచి మాంసం ముక్కలను స్వాధీనం చేసుకుని, ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపారు. ఆత్మారామ్ రాథియా, మయారాం రాథియా, హరిచరణ్ సావో సహా ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు నేరం అంగీకరించినట్టు అధికారులు తెలిపారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచగా వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించారు. అటవీ వనరులపై ఒత్తిడి పెరగడంతో వన్యప్రాణులు జనావాసాల్లోకి రావడం, ఇలాంటి ఘటనలకు దారితీయడం ఆందోళన కలిగిస్తోందని అధికారులు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డితో టీడీపీ ఎంపీల భేటీపై వైసీపీ విమర్శలు

**చంద్రబాబు ద్వంద్వ వైఖరి అంటూ వైసీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి విమర్శలు**

**బీజేపీతో పొత్తులో ఉంటూ కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తున్నారని ఆరోపణ**

**తెలంగాణ సీఎం రేవంత్‌తో టీడీపీ ఎంపీలు ఎందుకు కలిశారన్న అప్పిరెడ్డి**

**టీడీపీ, కాంగ్రెస్ మధ్య లోపాయికారీ ఒప్పందాలు బయటపెట్టాలని డిమాండ్**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వంద్వ రాజకీయాలు చేస్తున్నారని, ఆయన వైఖరి రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీజేపీతో పొత్తులో ఉంటూనే, కాంగ్రెస్‌తో లోపాయికారీ బంధాన్ని కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిన్న ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత రేవంత్ రెడ్డితో టీడీపీ ఎంపీలు ఎందుకు సమావేశమయ్యారని ఆయన ప్రశ్నించారు. టీడీపీ, కాంగ్రెస్ నేతల మధ్య ఏం జరుగుతోందని నిలదీశారు. టీడీపీ మహిళా నేతలు కాంగ్రెస్ నేతలను ఎందుకు కలిశారు? రేవంత్ రెడ్డితో కలిసి టీడీపీ ఎంపీలు ఎందుకు ఫోటోలు తీసుకున్నారు? బీజేపీ ఎంపీ వర్మ, రేవంత్‌కు బ్రేక్‌ఫాస్ట్ ఇవ్వడం, దానికి టీడీపీ నేతలు కూడా వెళ్లడం ఏంటి? అసలు ఏం రాజకీయాలు చేస్తున్నారు? అని అప్పిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డికి మధ్య ఉన్న రహస్య ఒప్పందాలు ఏంటో ప్రజలకు వెల్లడించాలని అప్పిరెడ్డి డిమాండ్ చేశారు. 'మీ లోపాయికారి ఒప్పందాలు ఏంటో బయట పెట్టాలి. రాష్ట్ర ప్రయోజనాలకు ఎందుకు విఘాతం కలిగిస్తున్నారు? యువత, విద్యార్థులకు ఏం మెసేజ్ ఇస్తున్నారు? అసలు వెన్నుపోటు రాజకీయాలు చేసేదే చంద్రబాబు,' అంటూ ఆయన ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు వీగిపోవడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందని, దీనికి బాధ్యులైన వారిని మహిళా లోకం క్షమించదని అప్పిరెడ్డి అన్నారు. చంద్రబాబు తన రాజకీయాలతో తీవ్ర అప్రతిష్టను మూటగట్టుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.




# అశ్వగంధ ఆకులపై కేంద్రం నిషేధం.. కారణం ఇదే!

**ఆహార ఉత్పత్తుల్లో అశ్వగంధ ఆకుల వాడకంపై కేంద్రం నిషేధం**

**కేవలం వేర్లు, వాటి సారాన్ని మాత్రమే వాడాలని ఆదేశం**

**ఆకుల వాడకంతో కాలేయానికి హాని కలుగుతుందని హెచ్చరిక**

**లాభాల కోసం వేర్లకు బదులుగా ఆకులను కలుపుతున్న కంపెనీలు**

**ఆకులతో ఉన్న ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశం**

శతాబ్దాలుగా ఆయుర్వేదంలో 'మూలికల రాజు'గా పేరొందిన అశ్వగంధ వాడకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆహార ఉత్పత్తులు, హెల్త్ సప్లిమెంట్స్‌లో అశ్వగంధ ఆకులను వాడటంపై పూర్తిస్థాయిలో నిషేధం విధించింది. ఆరోగ్య భద్రతా కారణాల దృష్ట్యా కేవలం అశ్వగంధ వేర్లు, వాటి నుంచి తీసిన రసాన్ని మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఖీూూ×) ఈ మేరకు ఏప్రిల్ 16న అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. అశ్వగంధ ఆకులు కలిపిన ఉత్పత్తులను తయారుచేయడం, విక్రయించడం లేదా దిగుమతి చేసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొంది. మార్కెట్‌లో ఇప్పటికే ఉన్న అటువంటి ఉత్పత్తులను వెంటనే వెనక్కి తీసుకోవాలని తయారీదారులను ఆదేశించింది. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్-2006 ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎందుకు ఈ నిషేధం? అశ్వగంధ ఆకుల్లో 'విథాపెరిన్-ూ' అనే రసాయనం అధిక మోతాదులో ఉండటమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. ఇది పరిమితికి మించి శరీరంలోకి వెళ్తే కాలేయానికి హాని కలిగించవచ్చని పలు అధ్యయనాల్లో తేలింది. ఇటీవల ఐస్‌లాండ్, జర్మనీ, భారత్‌లో నిర్వహించిన పరిశోధనల్లో అశ్వగంధ సప్లిమెంట్లు వాడిన కొందరిలో కాలేయం దెబ్బతిన్న కేసులు నమోదయ్యాయి. మరోవైపు, వేర్లతో పోలిస్తే ఆకులు చాలా తక్కువ ధరకు లభిస్తాయి. దీంతో కొన్ని కంపెనీలు లాభాల కోసం వేర్లకు బదులుగా చౌకగా దొరికే ఆకులను కలుపుతున్నట్టు ప్రభుత్వం గుర్తించింది. ఆయుర్వేద గ్రంథాలు కూడా వేర్లను మాత్రమే అంతర్గత వినియోగానికి సూచిస్తున్నాయని, ఆకులను కేవలం బయటి పూతగా వాడాలని చెబుతున్నాయని ఆయుష్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో వినియోగదారులు అశ్వగంధ ఉత్పత్తులు కొనేటప్పుడు ప్యాకేజీపై 'అశ్వగంధ రూట్ ఎక్స్‌ట్రాక్ట్' లేదా 'అశ్వగంధ వేరు సారం' అని స్పష్టంగా రాసి ఉందో లేదో సరిచూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం 'అశ్వగంధ ఎక్స్‌ట్రాక్ట్' అని ఉంటే అందులో ఆకులు ఉండే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# ఏఐజీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డికి అరుదైన అంతర్జాతీయ గౌరవం

**ప్రతిష్ఠాత్మక అమెరికన్ ఫెలోషిప్‌కు ఎంపికైన నాగేశ్వర్‌రెడ్డి**

**ప్రపంచంలోని టాప్-2 శాతం నిపుణుల్లో స్థానం**

**స్వదేశీ ఆవిష్కరణలు జరగాలన్న గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్**

ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. వైద్య, జీవ వైజ్ఞానిక ఇంజనీరింగ్ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే ప్రతిష్ఠాత్మక 'అమెరికన్ ఇనిస్టిట్యూట్ ఫర్ మెడికల్, బయోలాజికల్ ఇంజనీరింగ్ (ఏఐఎంబీఈ) కాలేజ్ ఆఫ్ ఫెలోస్'కు ఆయన ఎంపికయ్యారు. క్లినికల్ ప్రాక్టీస్‌లో ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని అద్భుతంగా ఉపయోగించినందుకు ఆయన్ను ఈ ఫెలోషిప్ వరించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలోని టాప్ 2 శాతం మంది నిపుణులకు మాత్రమే ఈ ఫెలోషిప్ దక్కుతుంది. ఈ గౌరవం పొందిన వారిలో నోబెల్ బహుమతి గ్రహీతలు, ప్రముఖ శాస్త్రవేత్తలు కూడా ఉండటం విశేషం. గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోస్కోపీని కేవలం నిర్ధారణ పరికరం స్థాయి నుంచి శక్తిమంతమైన చికిత్సా సాధనంగా మార్చిన వ్యక్తిగా డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆయన ఆవిష్కరణల్లో ఒకటైన 'నగి స్టెంట్', గ్యాస్ట్రోఇంటెస్టినల్ చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ఈ గుర్తింపు పట్ల డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి స్పందిస్తూ, ఇది తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. "ప్రస్తుతం మనం వైద్య రంగంలో కీలక మార్పుల దశలో ఉన్నాం. క్లినికల్ అనుభవం, ఇంజనీరింగ్ నైపుణ్యం, కృత్రిమ మేధస్సు (ఏఐ) సామర్థ్యాలను ఉపయోగించి స్వదేశీ వైద్య సాంకేతికతలను అభివృద్ధి చేయాలి. దీని ద్వారా భారత్‌లోనే కాక, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సేవల విధానాన్ని మార్చగలం" అని ఆయన పేర్కొన్నారు. పరిశోధనలకు సరైన పెట్టుబడులు, మద్దతు లభిస్తేనే ఆవిష్కరణల ఫలాలు సామాన్య ప్రజలకు అందుతాయని అభిప్రాయపడ్డారు.



ప్రజావీక్షణం
దినపత్రిక


### పంథా మార్చిన జక్కన్న.. మహేశ్ సినిమా షూటింగ్‌కు

# లాంగ్ బ్రేక్!

**మహేశ్-రాజమౌళి సినిమా షూటింగ్‌కు మే నెల మొత్తం బ్రేక్**

**ఎండల తీవ్రత దృష్ట్యా యూనిట్ కోసం జక్కన్న కీలక నిర్ణయం**

సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త వెలువడింది. షూటింగ్ షెడ్యూళ్ల విషయంలో ఏమాత్రం రాజీ పడని జక్కన్న, ఈ సినిమా చిత్రీకరణకు ఏకంగా నెల రోజుల పాటు విరామం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాంకేతిక బృందం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక భారీ సెట్‌లో మహేశ్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నేతృత్వంలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాట పూర్తి కాగానే, మే నెల మొత్తం షూటింగ్‌కు బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించారు. సాధారణంగా చిత్రీకరణలో విరామాలకు ఇష్టపడని జక్కన్న, యూనిట్ శ్రేయస్సు కోసం తన పంథా మార్చుకోవడం విశేషం. ఈ విరామ సమయంలో ఆయన పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ పనులపై దృష్టి సారించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం.భారత సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో సుమారు రూ. 1400 కోట్లకు పైగా వ్యయంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'వారణాసి' ఒక గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రమని, కథాంశం క్రీస్తు శకం 512 నుంచి భవిష్యత్తులోని 2027 వరకు సాగుతుందని తెలుస్తోంది. సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ అంశాలతో ఇది ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రను హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో రాజమౌళి డిజైన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.మహేశ్‌కు జోడీగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ప్రకాశ్ రాజ్ కూడా ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రత్యేకంగా 1.43:1 ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్న తొలి నాన్-ఇంగ్లీష్ చిత్రంగా 'వారణాసి' రికార్డు సృష్టించనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న శ్రీరామనవమి కానుకగా ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.





# ఏకతాటిపైకి దక్షిణాది సినీ నిర్మాతలు...

**'సిఫ్పా' పేరిట కొత్త సంఘం ఏర్పాటు**

**ఒక్కటైన దక్షిణ భారత సినీ నిర్మాతలు**

**'సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' (సిఫ్పా) ఏర్పాటు**



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖ నిర్మాతలు, ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చారు. సినీ నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 'సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' పేరుతో ఒక కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాలు చేశారు.థియేట్రికల్ నిబంధనలు, 8 వారాల ఓటీటీ విడుదల గడువు వంటి కీలక అంశాలపై పరిశ్రమలోని ఇతర వర్గాలు తమతో సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న సినిమా నిర్మాణ వ్యవస్థను ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదని, ఇలాంటి ఆకస్మిక మార్పులు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతాయని, గందరగోళానికి దారితీస్తాయని నిర్మాతలు అభిప్రాయపడ్డారు. నిర్మాత ప్రయోజనాలను దీర్ఘకాలికంగా కాపాడే లక్ష్యంతోనే 'సిఫ్పా'ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు.తక్షణ సమస్యల పరిష్కారం, నాలుగు పరిశ్రమల మధ్య సమన్వయం కోసం ప్రతి పరిశ్రమ నుంచి ప్రతినిధులతో ఒక ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న నిర్మాణ ప్రక్రియలు, హక్కుల విక్రయాలు, విడుదల ప్రణాళికలను యథాతథంగా కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా, ఓటీటీ విడుదల గడువుకు సంబంధించి ఏ సంఘానికి గానీ, రంగానికి గానీ ఎలాంటి హామీ పత్రాలు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి నిబంధనలపై సమిష్టి చర్చల ద్వారానే తుది నిర్ణయం తీసుకోవాలని, అప్పుడే నిర్మాతలకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.సినిమాకు ప్రాథమిక పెట్టుబడిదారు, నష్టభయాన్ని భరించేది నిర్మాతే కాబట్టి, పరిశ్రమకు సంబంధించిన అన్ని నిర్ణయాధికార ప్రక్రియలలో నిర్మాతదే సార్వభౌమాధికారం అని ఈ సమావేశం పునరుద్ఘాటించింది. ఈ కొత్త స్టీరింగ్ కమిటీ తరచూ సమావేశమై నిర్మాత ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని ప్రకటనలో తెలిపారు.

### కొత్త జానర్ ట్రై చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్...

# హారర్ అంటే హారరే!

టాలీవుడ్‌లో భారీ బడ్జెట్, కమర్షియల్ చిత్రాలకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పుడు కొత్త జానర్‌లోకి అడుగుపెట్టింది. తొలిసారిగా ఓ పక్కా హారర్ సినిమాను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. '418' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు.ఈ పోస్టర్‌లో రక్తం మరకలతో ఉన్న ఒక పాత తలుపుపై '418' అనే నంబర్ కనిపిస్తోంది. ఇది సినిమా కథాంశంపై ఉత్కంఠను రేకెత్తిస్తోంది. "హారర్ సినిమాల్లో నవ్వింది చాలు.. ఇక భయపడాల్సిన సమయం వచ్చింది" అనే ట్యాగ్‌లైన్‌ను పోస్టర్‌పై జతచేశారు. ఇటీవల కాలంలో హారర్ కామెడీలు ఎక్కువైన నేపథ్యంలో, ప్రేక్షకులకు అసలైన భయాన్ని పరిచయం చేసేందుకే ఈ సినిమాను తీస్తున్నట్లు చిత్రబృందం స్పష్టం చేసింది.కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వంటి స్టార్ డైరెక్టర్ ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఆయన సినిమాల్లో ఉండే డార్క్ థీమ్, ఇంటెన్స్ మూడ్ ఈ హారర్ చిత్రానికి అదనపు బలం అవుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.







### కన్నడ ఇండస్ట్రీ నుంచి మరో ఎపిక్ మూవీ...

# పోస్టర్ చూస్తేనే బీభత్సం!

'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన హోంబలే ఫిల్మ్స్, తమ తదుపరి యానిమేటెడ్ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. పరశురామ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 19న 'మహావతార్ పరశురామ్' అనే టైటిల్‌తో బీభత్సంగా ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ యానిమేటెడ్ చిత్రాన్ని 2027 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించింది.ఈ సినిమా, శ్రీమహావిష్ణువు దశావతారాల ఆధారంగా రూపొందుతున్న "మహావతార్ సినిమాటిక్ యూనివర్స్"లో రెండవది. గతేడాది విడుదలైన 'మహావతార్ నరసింహ' ఈ సిరీస్‌లో తొలి చిత్రం. ఆ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారీ విజయం అందుకుంది. ఇప్పుడు అదే కోవలో విష్ణుమూర్తి ఆరవ అవతారమైన పరశురాముడి గాథతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అధర్మాన్ని అంతం చేసే శక్తిగా పరశురాముడు ఎలా ఆవిర్భవించాడనే ఇతివృత్తంతో సినిమా సాగుతుంది.

**హోంబలే ఫిల్మ్స్ నుంచి మరో భారీ యానిమేటెడ్ చిత్రం ప్రకటన**

**'మహావతార్ పరశురామ్' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల**

**మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండో సినిమా**

**2027 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదల కానున్న చిత్రం**

# నా మాటలను వక్రీకరించారు.. నేను అలాంటి వాడిని కాదు: ప్రకాశ్ రాజ్

**రామాయణంపై తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ప్రకాశ్ రాజ్**

**కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపణ**

**తాను హిందూ వ్యతిరేకిని కాదని, అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టీకరణ**

**ప్రశ్నలకు బదులివ్వలేకే కొందరు నేతలు ఈ ముద్ర వేస్తున్నారని విమర్శ**



రామాయణం, హిందూ ధర్మంపై ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో ద్వారా వివరణ ఇచ్చారు.ఇటీవల ఓ సాహితీ కార్యక్రమంలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని వదిలేసి, అందులోని కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. తాను శ్రీరాముడిని కించపరిచానని, హిందువుల మనోభావాలను దెబ్బతీశానని జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను అన్ని ధర్మాలను సమానంగా గౌరవిస్తానని, ఎవరినీ తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని తెలిపారు.సమాజంలోని లోపాలను ప్రశ్నిస్తున్నందుకే తనపై కొందరు రాజకీయ నాయకులు 'హిందూ వ్యతిరేకి' అనే ముద్ర వేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే తన గొంతు నొక్కేందుకు ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం తాను పొలం పనులతో తీరిక లేకుండా ఉన్నానని, ఆ పనులు పూర్తయ్యాక ఈ విషయంపై మరింతగా మాట్లాడతానని ప్రకాశ్ రాజ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com